12 పేజీలు అర్ధణా.

"నీకూసే వారు లేకూ నాకూ నావారు లేకూ వడరా పల్లెటూరు పోదము పైరైతుబిడ్డ!"

జమీన్‌రైతు

లోకానికి అన్నం బెట్టెద నేను.

[illegible] నేను.— రైతు.

సంవత్సరం చందా రు 3 — [illegible] ఇదే.

సంపుటము 9 | శుక్రవారము 20—5—38. - నెల్లూరు | సంచిక 19

జమీందారీపద్ధతి రద్దుకావలెను

అఖిలభారత రైతుమహాసభ

అధ్యక్షులు:

స్వామి సహజానంద సరస్వతిగారు.

అఖిల భారత రైతుమహాసభ మే 15 వ తేదిని బెంగాలులో కొమిల్లాయందు జరిగెను.

"కాంగ్రెసు హైకమాండు కిసానుసభలను అణచివేయవలయునని ప్రయత్నించినచో ఫలితం చాల ప్రతికూలముగ పరిణమించును. కిసాను ఉద్యమమును రూపుమాపదలచినచో స్వాతంత్ర్య సమరమునకు ఒక పెద్ద అడ్డంకిని కల్పించినవారగుదురు. అందువలన జాతీయ సంకల్పమునకు ప్రతిఘాతము కలుగును." అని కొమిల్లాయందు సమావేశమైన అఖిలభారత కిసాను సభాసమావేశ అధ్యక్షోపన్యాసమున స్వామి సహజానంద సరస్వతిగారు తెలియజేసిరి.

అఖిలభారత కిసానుసభ ఆహ్వానసంఘాధ్యక్షులు కామినీకుమారు దత్తుగారు ప్రతినిధుల నాహ్వానించుచు త్రిపురలోని కిసానుఉద్యమమును గురించి తెలిపిరి. రైతుల కనీసపు కోర్కెల నీక్రిందివిధంగా తెల్పినారు—(1) నిజముగ వ్యవసాయదారునికి భూమిని పంచుట (2) ఋణభారమును తగ్గించుటకు ఏర్పాట్లు, ఋణసంస్థల నేర్పాటుచేయుట (3) మొత్తము పన్నులను తగ్గించుట; అర్థికముగ లాభములేని వాటికి పన్ను లేకుండా చేయుట (4) కటినమయిన పన్నులను రద్దుచేయుట, దీనికిబదులు సరియగుపన్నును పైవారినుండి వసూలు చేయుట (5) పేదవారిపై మరల [illegible] విధించక ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను గరపుట (6) [illegible] ఎక్కువ చేయుట (7) పనిలేని రైతులకు [illegible] కల్పించుట.

కిసాను సమస్యపట్ల కేవలము కాంగ్రెసుమహాసభ [illegible] దత్తుగారు పలికిరి. కిసానుసభ స్వాతంత్ర్యమయిన [illegible] కాంగ్రెసుసంస్థనే బలపరచుచున్నదనియు, కిసానుసభలు కలుపుటకు కాంగ్రెసు అంగీకరించిన పక్షమున రెండు సంస్థలకు [illegible] ఏర్పడునని నుడివిరి.

సహజానంద సరస్వతిగారి అధ్యక్షోపన్యాసము.

"సరియగు నాయకుని నాయకత్వమున కిసాను ఉద్యమమును నడిపిన పక్షమున దాని ఫలితముగ కాంగ్రెసు ఎక్కువగ బలపడగలదు. కిసానుసంస్థ దానిని ప్రత్యేకముగ నడపిన పక్షమున కాంగ్రెసుయొక్క బలము క్షీణించుచున్న భయమునకు సరియగు కారణములు లేవు. సంస్థను నడుపునాయకుల [illegible] ఉద్యమ మెట్లు పరిణమించునది తెలుపును. కాంగ్రెసు సభను [illegible] చేయ ప్రయత్నించిన పక్షమున, సభానాయకత్వమును ప్రతిఘాతపక్షమువారికి మార్చవలసి వచ్చును. ఇలాటివిధముగ కొమిల్లాలో అప్పుడే జరిగినది. కిసాను ఉద్యమమును [illegible] పక్షమున మన స్వాతంత్ర్య సమరమునకు అడ్డంకి ఏర్పరచినవారగుదురు.

కిసానుసభలపట్ల ప్రస్తుతము కాంగ్రెసునాయకులవలంబించు విధానమునే యింక ముందుకూడ సాగించినపక్షమున పరిస్థితులు చాల విషమరూపము దాల్చగలవు. అది కాంగ్రెసునకు చాల చెరుపు. కిసానుసభలు పుట్టుటకు కాంగ్రెసే ఒకవిధముగ కారకురాలు. దీని నొకదానిని ఏర్పాటు చేసిన పిదప దీననే మరల నాయకులందరు అణచివేయ ప్రయత్నించుట చాల అన్యాయము.

ఈసందర్భమున కొన్నివిధానము నవలంబించుట మాకొకమాత్రము యిష్టములేదు. పేదతనము, అమానుషత్వము, ఆకలి మొదలగు వాటిని రూపుమాపుటయే కిసాను ఉద్యమము యొక్క ముఖ్యోద్దేశము.

భూస్వాములు ధనికులపై ఈపున్యక [illegible] ప్రచారము చేయుదురు. [illegible] కిసానులకు బద్ధశత్రువులు. ధనిక, భూస్వాములకే కిసానుల యిప్పటి దుర్గతికి కారకులు.

బ్రిటిషు నిరంకుశత్వ విధానముపై కాంగ్రెసు ఎట్లు పోరాడుచున్నదో, అట్లే కిసానులు, 'భూస్వామిత్వం' ఎపై పోరాడుచున్నారు

త్రివర్ణపతాకము-ఎఱ్ఱజండా

కిసాను సభలో ఎఱ్ఱజండా ఉపయోగించునపుడు ఒక విధముగ వ్యతిరేకము ఏర్పడింది. కొందరు దానిని వికేకము మైనదనియు, జాతీయతకు సంబంధము లేదని కొందరు అనిరి. [illegible] విధానమును నూదించుచుండిరి. [illegible] మొదలగు సభలలో అంతటను త్రివర్ణ పతాకమునకే ప్రాముఖ్యమున్నది. దాని ప్రాముఖ్యతను కిసానుసభకూడ గుర్తించినది.

కాంగ్రెసు మంత్రివర్గము కిసానులు.

కాంగ్రెసు మంత్రులు కిసానులకు చేసిన పనులేమియు లేవు కాంగ్రెసేతర మంత్రివర్గములు చేసిన అభివృద్ధికర కార్యములకంటె కాంగ్రెసు మంత్రివర్గములు చేసిన దేమియులేదు. కాంగ్రెసువారు ఎప్పటికప్పుడే జమీందారులతో రాజీకి రాదలచుచున్నారు. కిసానులలో చాల అసంతృప్తి ప్రబలినది. షేక్ భగార్ తీర్మానములు ఎన్నికప్రమాణములు అన్నిటిని గాలికెగదరిచేసిరి. ఉద్యోగ స్వీకరణవలన కలిగిన అధికారములను కిసాను, మజ్దూరు సంస్థలను అణచివేయుటకు ఉపయోగించుచున్నారు.

ముందు కార్యము.

బలవంతముగ ప్రవేశపెట్టబోవు ఫెడరేషనును ఎదుర్కొన కాంగ్రెసు నిశ్చయించినది. అట్టి సమరం ఒకటి ఏర్పాటయినచో ప్రజలందరును కాంగ్రెసును బలపరచవలయును. దీనికి కిసానులను తయారుచేయవలసి యున్నది. ఈపనినే కిసానుసభవారు చేయుచున్నదికూడ.

భారత కాంగ్రెసు సంఘము భారత రైతుసంఘముగా నుండజాలదు.

భారత రైతులకును స్వతంత్రమగు ప్రత్యేకసంఘముండవలెను. కాంగ్రెసులో 100 కి 98 మంది రైతులున్నారు గనుక కాంగ్రెసే రైతుసంఘమని అంగీకరించినచో అధికమగు ప్రమాదము కలుగును. ఇది [illegible] వాదము. ఈ సిద్ధాంతము నంగీకరించినచో కాంగ్రెసులో హిందువులు ఎక్కువ మెజారిటీగా నున్నందున కాంగ్రెసే హిందూసంఘమని కూడ నంగీకరించవలసి యుండును. దేశములో రైతుల సంఖ్య ఎక్కువ [illegible] రైతులదేశము కాదో అటులనే కాంగ్రెసుకూడ రైతుల సంఘము కాదు. రైతులలో ఎక్కువ భాగము పండించిన పైరులను, నొత్తులను, [illegible] సమూహాలు నిర్ణయించుచున్నగుపవులతో నియమించుచున్న [illegible] యుండును; రైతుల ప్రత్యేకముగా కాదు. కాంగ్రెసు కేవలము రైతుసంఘముగా నుండవలెనని నేను కోరను. ఎప్పటికైనను కాంగ్రెసు భారతీయులలో రైతుసంఘముగా నుండజాలదనియే నేను కోరెదను. అటుల ఉండవలెనన్న రైతుల ధనమును కేవలముగాని ధనాఢ్యులకుయున్నవారికి కాంగ్రెసులో అధికమగు పలుకుబడి యుండకూడదు. రైతుల లాభముల కొరకు కాంగ్రెసు ఎక్కువ శ్రద్ధతో పనిచేయవలెను. కాంగ్రెసు నిశ్చయముగా రైతుసంఘముగా నుండవలెనన్న ధనిక పద్ధతిని జమీందారీపద్ధతిని రూపుమాపుటకు కాంగ్రెసువారు సర్వశక్తులను వినియోగించి అధికమగు పట్టుదలతో పోరాడుచుండవలెను. కాంగ్రెసువారట్టి కార్యక్రమమును నిష్కపటముగా ప్రారంభింపగానే ధనికులును జమీందారులును కాంగ్రెసును వదలివేసెదరు. అపుడు కాంగ్రెసు భారతజాతీయ సంఘము కాజాలదు. కాంగ్రెసు జాతీయసంఘముగా నుండునెడల అది రయితుసంఘముగా నుండజాలదు. నిజమైన రైతుసంఘము రైతుల అభివృద్ధికొరకు తీవ్రముగా పోరాడవలెను. అట్టి పోరాటముతో కాంగ్రెసు నాయకత్వమును వహింపజాలదు. కాంగ్రెసు జాతిసంఘమగుటచే అన్నితరగతుల ప్రజల హక్కులనుకూడ కాపాడుచుండవలెను. బ్రిటిషు సామ్రాజ్యవాదమును సమర్థించుచున్న వారితో మనము స్నేహభావమును కలిగియుండునెడల బ్రిటిషు సామ్రాజ్యవాదముతో [illegible] జమీందారులకు లాభము [illegible] కోరుచున్నయెడల మనము రయితుల కొరకు పోరాడ లేము. జమీందారుల [illegible] [illegible] [illegible] వీటికి [illegible] [illegible] సామాగ్యము కలుగదు [illegible] [illegible] సామ్రాజ్యముయొక్క లాభము [illegible] పాద్యముకలదు" అని తెలిపి [illegible] ఇది యెటుల అసంగతమో అటులనే జమీందారుల లాభములకును రయితుల లాభములకును కూడ సర్దుబాటు సాధ్యము కలదను వాదముకూడ కేవలము అసంగతమే యగును.

కాంగ్రెసువారు రైతుల లాభములపట్ల ఎక్కువ శ్రద్ధ [illegible]

ఇప్పుడు దేశములో [illegible] రైతు తరగతులవారు [illegible] చాల [illegible] [illegible]

[illegible] 4 వ పేజీ [illegible] చూడుడు.

హిట్లరు నాజీజము

—కేసివారపు సుబ్బారావుగారు

ఫాసిజము అతిదారుణమైన ఉద్యమంగానే ప్రపంచములోనికి వచ్చినది. ప్రతికోటిలోను ఉండే మహారాజులు, రాజులు, జమీందార్లు, శ్రీమంతులు, భూస్వాములు, వారి పలుకుబడి వారిస్వలాభాలకు వారివారిపొట్టకొట్టి, ఎక్కడనుండో ఇష్టపడి పనిచేయరులని కష్టంచేసి అధికాంతో ఫాసిస్టులకు ధనమును సమకూర్చుతున్నారు. కార్మిక, కర్షక సంఘాలు లేకుండా చేసివేయడం వల్ల ఫాసిజము తనకు కలసివచ్చిన ప్రతిపనిని చేసుకుపోతుంది. ఫాసిజమువలన కలిగే నష్టములను ప్రజలకు తెలిసి తిరుగుబాటు చేస్తారేమోనని ఎప్పుడూ భయపడుతూ ఉండే ఫాసిజము తనకు తానే తెరతీసుకుంది. ఫాసిజమువలన కలిగే నష్టములను ప్రజలకు తెలియకుండా చేయడమే కాకుండా ఫాసిజమును అనుసరించి ప్రపంచములోని అన్ని దేశములలోను ఫాసిజమే ఉన్నదని ప్రజలు భ్రమపడేటట్లు చేస్తున్నారు. కార్మిక, కర్షక సంఘాలు లేకుండా చేసివేయడం వల్ల ఫాసిజము తనకు కలసివచ్చిన ప్రతిపనిని చేసుకుపోత

చీనాకు జర్మనీ రష్యా తోడ్పాటు

మరొక్క సంవత్సరం యుద్ధం జరిగితే జపాను పని ఢకమకలగును

యుద్ధమువలన జపానుకు విపరీతముగు ఖర్చు అగుచున్నది.

జేమ్సు మిల్సుగారు

అమెరికాలోని అస్సోసియేటెడు ప్రెస్సు విశేష విలేఖరిగా నున్నట్టి జేమ్సు మిల్సుగారు చైనానుండి బొంబాయికి నే 18 వచ్చిరి. వీరుకొన్ని సంవత్సరముల క్రిందట యూరోపులో పత్రికా ప్రచారము జరిగినప్పుడు ఇచటి పరిస్థితులను తెలిసికొని అమెరికాకు తెలియజేయుట కిచటకు విశేషరిగా వచ్చియుండిరి. అబిసీనియాయుద్ధము జరిగినప్పుడు వీరు అమెరికాను అస్సోసియేటెడు ప్రెస్సు ప్రతినిధిగా ఆడిస్ అబాబాలో నుండిరి.

చీనా జపానుయుద్ధమును గూర్చి జేమ్సుమిల్సుగారు ఈక్రిందివిషయములను తెలియజేసిరి.

చీనా మరొక్కసంవత్సరము జపానును ఎదిరింపగల్గినయెడల జపాను నిప్పుకాకుండ నిరాధార స్థితిలోనికి రాగలదని చీనాలో సైనికాధికారులును విదేశాంగశాఖాధికారులును తలచుచున్నారు. జపానుకు ద్రవ్యము పూర్తిగా అయిపోగలదు. వస్తుసామగ్రికి కొఱవు ఏర్పడును.

ఈయుద్ధములో దిగినందుకు జపానుకు ఇంతవరకు 800 కోట్ల ఎన్నుల ద్రవ్యము ఖర్చు అయినది. (రమారమి 600 కోట్ల రూపాయలవరకు ఖర్చుఅయినది) జపాను ప్రభుత్వమునకు సాలీనా బడ్జెటుకర్చు మొత్తమునకు రెట్టింపుమొత్తము ఈ యుద్ధానికి కర్చుఅయినది.

జపానువారి ఎన్నుయొక్క మారకపురేటు చాలాదారుణముగా తగ్గిపోవుటవల్ల విదేశాలతో జపానుకుగల రవాణావ్యాపారము, క్షీణించెను. జపానులోనున్న అమెరికను కంపెనీలున్ను బ్రిటిష్ కంపెనీలున్ను తమ వ్యాపారమును ఇంచుమించుగా నిలిపివేసినవి. ఎన్నుయొక్క మారకపురేటు యింకను క్షీణించగలదని విదేశీయ వర్తకులు చాలమంది భయపడుచున్నారు. జపాను ప్రభుత్వము చెల్లించవలసిన బాకీలను చెల్లింపలేక కొంతకాలము బాకీలవాయిదాలను చెల్లింపక నిలిపివేయుచేసెపోయుచున్నారు.

చీనాపటాలములసామర్థ్యమును జపాను ప్రభుత్వము సరిగా గ్రహింపక యుద్ధములోనికి దిగెను. మూడుమాసాలలో చీనాను జయింపగలమనే ధైర్యములో జపానువారు యుద్ధానికిదిగిరి కాని యుద్ధమారంభమై ఇప్పటికి 9 మాసములు గడచెను. ఇంకను యుద్ధము ముగియునట్టి సూచన లెక్కడను కన్పించుటలేదు.

చీనాకు సర్వసేనానియగు చియాంగుకైషేకు యొక్క చీనాజాతికిని నేడు నాయకుడై యున్నాడు. ఆయనచేతిక్రింద నేడు 80 లక్షల సైనికులున్నారు ఈసంవత్సరాంత్యమునకు మరొక 40 లక్షల సైన్యము తయారుకాగలదు. ఈక్రొత్త సైనికులందరును జర్మను ప్రవీణులచే తర్ఫీయదు చేయబడుచున్నారు.

చీనాదేశము ఎంతకాలమైనను యుద్ధమును సాగించుటకు తగినంత ద్రవ్యమును కలిగియున్నది విదేశాలలో చైనాకు మంచిపరపతి కలదు. విదేశాలలో చైనాకు అప్పుపుట్టుచున్నది. కాని జపానుప్రభుత్వము తన దేశములోని ప్రజలవద్దనుండియే నిర్బంధముగా ఋణములు తీసికొని ద్రవ్యమును సేకరించవలసివచ్చుచున్నది. జర్మనీయున్ను ఇటలీయున్ను జపానుకు మిత్రులమని చెప్పను కట్టినప్పటికిన్ని, జర్మనీనుండి గాని ఇటలీనుండి గాని జపానుకు లభించుచున్న సహాయము మేమిన్నీలేదు.

చైనాకు రష్యాచేయుచున్న సప్లయిలు

చైనాకు రష్యా అనేకవిమానములను సప్లయి చేయుచున్నది ఫిరంగిమోటారులను ఇతర ఆయుధములను సప్లయిచేయుచున్నది. అయితే ఇదంతయును రొక్కమునకే సప్లయిచేయుచున్నది. ఇంతవరకును 400 బాంబువిమానములను, వేటాడి తరిమెడి విమానములను చైనావారు రష్యానుండి కొనితెప్పించిరి. ఈ విమానములను నడిపించెడి వైమానికులు కూడ రష్యాన వాలంటీరులైయున్నారు. గత 2 మాసములలోను ఈ రష్యను విమానములు జపాను విమానములతో అద్భుతముగా పోరాడెను.

హాంకోనగరమిప్పుడు చైనాకు ముఖ్యపట్టణమై యున్నది. హాంకోనగరముమీదకు వచ్చిన 12 జపాను విమానములను ఒక్క అరగంటలో చైనా వారి విమానములు క్రిందకు పడగొట్టుట నేను కన్నులార చూచితిని. ఈ సాహసకార్యము రష్యను వైమానికులద్వారా జరిగెను.

ఇంతవరకును జపానువారివి 450 విమానములు నాశనము చేయబడెనని చీనాలోని బ్రిటిషుసైనికవ్యవహార కర్తలును అమెరికను కర్తలును చెప్పుచున్నారు. రమారమి అదే సంఖ్యగల చీనా విమానములు నాశనముచేయబడెనని జపాను వైమానికశాఖాధికారులు చెప్పుచున్నారు.

జననష్టము.

ఇంతవరకును చీనావారి తరపున 6 లక్షలమంది మరణించిరి. జపాను వారితరపున 1 లక్షమంది మరణించిరి. 2½ లక్షలమంది హతగాత్రులైరి. పైచెప్పిన సంఖ్యలలో సాధారణ పౌరులయందు కలిగిన జననష్టము చేర్చబడలేదు. సాధారణ పౌరులలో 2 లక్షలమంది మరణించిరి.

చైనాలో జాతీయమైకమత్యము పట్టుదల

యుద్ధమారంభమైన నాటినుండియు ప్రజలలో ఐకమత్యము, పట్టుదల ఎక్కువగుచున్నవి స్త్రీలుకూడా రణరంగమున కేగుచున్నారు మృత్యు సన్నద్ధ పటాలమునందు, చావుకు వెరువని సైన్యములనియు కొన్ని స్త్రీ భటసంఘము లేర్పడియున్నవి. పురుషులతో కలసి కందకములలో దిగి స్త్రీలుకూడా పోరాడుచున్నారు.

ప్రస్తుత యుద్ధస్థితి

ప్రస్తుతము హాంకౌ రైలుమార్గము వెంటనుండు చా మండి కైఫెంగు మీదుగా హై చౌవరకు చైనాయొక్క తూర్పు కోస్తా వెంట యింగా రైలు మార్గముకలదు. జర్మను యుద్ధ ప్రవీణుల సహాయముతో యీ రైలుమార్గ సంరక్షణము చాలా బందోబస్తు చేయబడియున్నది. ఇచట 6 లక్షలమంది చైనా సైనికులును 3 లక్షలమంది జపాను సైనికులును యీ లంగుహై రైలు ప్రాంతమున తీవ్రముగా పోరాడుచున్నారు. ఈ యుద్ధములో ఒక విచిత్రవిశేష మేమనగా కమ్యూనిస్టు దేశాలకు వ్యతిరేకంగా పోరాడవలయుననే సంకల్పముతో జర్మనీయున్ను జపానున్ను సఖ్యత కలిగియున్నప్పటికిని, చైనాకు జర్మనీలోని యుద్ధతంత్ర ప్రవీణులు చైనాకు సహాయము చేయుచు చైనాసేనలకు తర్ఫీదును చేయుచున్నారు. చైనాకు జర్మనీ ఆయుధసామగ్రిని సమృద్ధిగా సప్లయి చేయుచున్నది.

యామాయి ఆక్రమణ

దక్షిణమునన్నున్న యామాయి ద్వీపమును జపానువారు ఆక్రమించిరి. కాని ఆంగ్లేయుల కలిగెడి సర్వసహాయ మెట్టిదో చెప్పజాలము దక్షిణచీనా దండెత్తునెడల అచటకు చైనాసేనలు కొన్ని ఉత్తరమునుండి మరలి రాగలవనే అభిప్రాయంతో జపానుసేనలు యామాయిపై దండెత్తి యుండవచ్చును. కాని, ఉత్తర ప్రాంతమున పోరాడుచున్న జపాను సేనలలో నుండి 10 రెజిమెంట్ల పటాలములను దక్షిణమునకు పంపజాలరు. అని ఒకానొక అధికారిగారు నేను హాంకోనుండి వచ్చునప్పుడు నాతో చెప్పిరి.

ఇటీవల చీనావారికి కలిగిన విజయములకు కారణము చీనావారి బందిపోటు పటాలములు జపానుసేనలను వెనుక వైపునుండి కీడొనర్చుటయే రైలుమార్గము పొడుగునను యీరీతిగా జపాను సేనలపైబడి చాటుమాటు పోరాటమును చీనా సేనలు సాగించెను.

ఇండియాకు జపానువారివలన భయములేదు.

హాంకాంగులోను, ఫ్రెంచిఇండోచీనాలోను సయాములోను, స్ట్రెయిటు సెటిల్మెంటులోను, డచ్చి యీస్టుఇండీసులోను కల సైనికాధికారులకు జపానువారివల్ల ముప్పు మూడునని భయము ఏమియును లేదు. అచటి పరిస్థితులను నేను పరిశీలించిన పిమ్మట నాకు తెలిసినది. చీనా జపాను వారివల్ల ముప్పు మూడునని భయము ఏమియును లేదు అచటిపరిస్థితులను నేను పరిశీలించిన పిమ్మట నాకు తెలిసినది. చీనా జపానుయుద్ధము ఆరంభమైనప్పుడు ఇండియాకు సింగపూరునకు జపాను వారివలన అపాయము కలుగునేమోయను భయముకలిగెను. కాని ఆస్ట్రేలియనుల కిప్పుడు అటువంటి భయము లేదు చీనాలో జపానువారికిగల కార్యభారము ఇప్పుడు చాలా ఎక్కువగా నున్నది. గనుక వారి దక్షిణ ప్రాంతములకు రాజాలరు.

జపాన్ యొక్క యుద్ధకౌశలము చాలా ఎక్కువైనదని యిదివరలో ఊహింపబడెను. కాని, మెట్టమీదనేమి, నీటిమీదనేమి, జపాను తనయుని తులంతగా గురితప్పక కొట్టగల సమర్థులు కారని యిప్పుడు ఋజువైనది. కనుక జపాను యుద్ధ ప్రాబల్యము అజేయమైనదని భయము అమెరికా వారికి గాని ఇతర పెద్దసామ్రాజ్యరాజ్యాల వారికి గాని ఉండనక్కరలేదు.

విషవాయు ప్రయోగం.

చైనాలోని పట్టణములపై జపానువారు విషవాయువులను విస్తరింపజేయు బాంబులను విమానములనుండి ప్రయోగించెయెడల, చైనావారు జపానుమీదకు తమ విమానములనంపి జపానులోని పట్టణములపై బాంబులను ప్రయోగించుటకు నిశ్చయించియున్నారు. రష్యన్ విమానములు రష్యను వైమానికులచే నడిపింపబడును. ఈవిధంగా జపానుమీదకు చైనావారు దండెత్తగలరు.

నకలు మందుల చూచి మోసపోకుడు

40 సం॥లుగా ప్రఖ్యాతిజెందినది. కేవలముబాధనివ్మారిణి.

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును, పార్శ్వపు నొప్పుల బారదోలును, పోట్ల పోగొట్టును, బెణుకుల ఛేదించును, వాపుల రూపుమాపును, దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.



నమ్మకమైన నగల వర్తకులు

గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు

చిన్నబజారు, నెల్లూరు.

బంగారు మెడినగలు విక్రయమునకు సిద్ధముగనున్నవి. తీసివి ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల రత్నములతో నగలు తయారుచేసి యివ్వబడును.

శ్రీ గోపాలురెడ్డిగారి - వివాహమహోత్సవం.

పదిమంది మద్రాసుమంత్రులలో స్థానిక సంస్థల మంత్రియగు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు చిన్ననాటి, అదిగూడా గాంధీగారి బ్రహ్మచారిగా వుండడముచేత, యింతవరకున్న వివాహ ప్రయత్నాలు మరింతతీవ్రమై రాష్ట్రమంతా పలుకుల వారిని ఆవహించడం మొదలెట్టినారు. అప్పుడు గనక ఈ వివాహము జరిగిన కొంతవరకు తెలియడం లేదు. మరికొందరు మద్రాసుసిటీలో ఒకరాత్రంతట యిద్దరు పెండ్లి చేసుకోనేరానికి సిద్ధంగావున్నాడని చెప్పుకునేవారు. ఎవరేమైనా కొంతకాలం స్థానికంగానే వుంటూ మాత్రం బంధువులలో నే సంబంధం కుదిరినదియే అభిప్రాయపడుచుండిరి "గాంధీ ఎన్నడింకను పెండ్లి చేసుకోమని చెప్పినట్లు" తెలుసు అలాంటిరూమర్ లన్నీ చల్లబడి స్వాతంత్ర్య యోధులలో ఒకరైన శ్రీ గిద్దలూరు రామిరెడ్డిగారి ద్వితీయపుత్రికయగు చి॥ సౌ॥ నిమ్మల లక్ష్మీకాంతమ్మగారిని మద్రాసులో జే 8-6-48 దిన వివాహమాడెదరను శుభవార్త ఒక నెలలోపలే క్రిందట అందరికి తెలిసి ఆనందపడ్డారు.

ఇక ఆహ్వానాలకోసం నేరుగ స్వబంధువులకే గాక, జిల్లాలో కాంగ్రెసువాదికిన్నీ, మంత్రియగుటచే రాష్ట్రమంతట నిండియుండు కాంగ్రెసువారికిన్నీ, ఉద్యోగస్తుల అందరికిన్నీ ఆహ్వానములు పంపబడినవి. పెండ్లికి మద్రాసుకు దక్షిణం అనకొన్నంత మంది హాజరుకాకపోయిన, ఆంధ్రదేశంనుండి అనేకులు పెండ్లికి రాసాగిరి మరి రెండుదినములు అన్ని రైళ్లనుండి పెండ్లి నిమిత్తమై సెంట్రల్ స్టేషన్ లో ఖద్దరువాలాలు గాంధీటోపీలతో దిగేవారు జాస్తయిపోయిరి వెంటనే పెండ్లిస్థలానికి తీసుకపోయేటన్ను యేర్పాట్లువాలంటీర్లు చేయుచుండిరి. పెండ్లి దినం షుమారు 60 మందికిపైగా గ్రాండు ట్రంకు ఎక్స్ ప్రెస్సులో వేంచుండిరిలే, పెండ్లి బస్సులలో పచ్చయప్ప హాస్టలుకు సుఖముగ సమయానికి చేరుకొంటిమి

వివాహపేర్పాట్లు

మాబస్సు పూనమల్లిహైరోడ్డులో కుబేరా ఫిలిమ్సుకొద్దకు వచ్చేటప్పటికి కాంగ్రెసు జండాలతో అలంకరింపబడిన పెండ్లిపందిరి కన్నుల సాక్షించెను. పెండ్లిఆవరణగేటువద్ద యూరోపియన్ సార్జంట్లు ట్రాఫిక్ కంట్రోలుచేయుచుండిరి. లోన సిటీపోలీసులు ఆర్డరుమ మెయిన్ టైన్ చేయుచుండిరి. పచ్చయప్పహాస్టల్ గదులలో సామానులను భద్రముచేసుకొని, ఫలహారశాలలో కాఫీపుచ్చుకొని ఒకఫర్లాంగు దూరములోవుండు వివాహమంటపానికి మాపెల్లాను కాన్వాయ్ అంతా పయనమైతిమి.

వివాహమంటపము.

షుమారు 10 ఎకరముల వైశాల్యములోవుండు చెట్లమీదను, భవనములమీదను, బ్యానరుల కిరు పైపులను జాతీయ జెండాలు కట్టబడియుండెను మధ్యబంగళాలో పెండ్లికుమారుడు, చుట్టములు విడిదిచేసిరి. దానికి ప్రక్కన 20X30 అడుగులుగల పెండ్లిమంటపము అమర్చబడియుండెను లోన చిత్రింపబడిన ఖద్దరు పరదాలతోను, పైభాగము తివాసీలు, పరుపులు పరచబడెను. వెలుపలి భాగము మకరందపు పువ్వులతో జాతీయ జండాలవలె అలంకరించిరి. ముందుభాగమున అమర్చబడిన ఎలెక్ట్రిక్ లైట్లు జాతీయజెండా రంగులతో కన్నుల పండువుగా వుండెను. [illegible] పాన్ (దూరశ్రవణ యంత్రము) కన్నెర్ల [illegible] కల అప్పుడప్పుడు జాతీయ గీతములను [illegible] ముడిరి. దక్షిణాదిపన్నాయి 30 [illegible] ఏర్పాటు చేయబడెను. [illegible] ఫ్లడ్ లైట్లు మంటపమును పట్టపగలు [illegible]

ఆహ్వానపందిరిలో [illegible] స్త్రీలకు ప్రత్యేకము [illegible]

లక్షలాది, చందన తాంబూలాదులతో బెజవాడ, వీరవాసువారు గౌరవించుచుండిరి.

కాంగ్రెసుమంత్రులు, కార్యదర్శులు, యం. యల్. ఏలు, యం. యల్. సీలు, జిల్లాబోర్డు మెంబర్లు, మునిసిపల్ కౌన్సిలర్లు, జస్టిస్ పక్షమువారు, జమీందారులు, యూరోపియనులు, జి. ఏ. జకేశం, మద్రాసుమేయర్, మద్రాసు ఫోట్టువారు, కేబాల సోదరులు, గునుపాటి యానాదిరెడ్డిగారు మొదలైనవారు మంటపానికి ఎదురుగట్టు కుర్చీలమీద ఆసీనులైరి. ఎదురుగా ఆంధ్ర, తమిళ దేశములనుండి వచ్చిన కాంగ్రెసువారంతా షుమారు 3 వేలకుపైగా తివాసీలమీద కూర్చొనిరి. కుడివైపున స్త్రీలువుండిరి.

ఇదంతా చూస్తే ఒక కాంగ్రెసు కేంపున్న వచ్చియున్నామా! యని తోచకపోయినది కాదు. చూచుటకు దృశ్యము కన్నులపండువుగ నుండెను.

వివాహము.

సా॥ 6½ ఘంటలకు పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తె బంగళానుండి పాదచారులై నడిచివచ్చి అందరుచేసినిల్వగా పెండ్లిమంటప మధ్యభాగమున ఆసీనులైరి. మామగారు, శ్వేతసోదరులున్నూ ప్రక్కన ప్రధానమంత్రి, యింకాకొందరు మంత్రులుకూడ కూర్చొనియుండిరి శ్రీమతి దుర్గాబాయి కనకమ్మ, శ్రీమాగంటి బాపినీడు, శ్రీ బి. యస్. మూర్తిగార్లు పైపెత్తనము వహించుచుండిరి.

శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారు పౌరోహిత్యము వహించిరి.

"ఈ చరిత్రాత్మకమైన వివాహము పూర్వపద్ధతులవలె జరుగుటలేదు. వివాహపద్ధతి మార్చవలెనని అభిప్రాయము లోకానగలదు. ఎట్లో ఏ విధానమో అనువివయములలో అభిప్రాయభేదములున్నా వున్నవి.

వివాహములెట్లు జరుగుచున్నవి? కొందరు రిజస్టరు చేసుకొనుట; ఉంగరములు మార్చుకొనుట; కొందరు వేదోక్తముగచేసుకొనుట; కాలమార్పుల ననుసరించి పలువురు పలుపలువిధముల అభిప్రాయములు కలిగివున్నారు. కొందరికి పూర్వవిజ్ఞానంతో సంబంధము వదలుకొని వివాహం చేయుట గిట్టదు. అవసరమైనమార్పులు చేసుకొని వివాహంచేసుకోవాలని యిష్టపడువారు మరి కొందరుగలరు. వేదోక్తంగా, తాంత్రికంగా (క్రియారూపకంగా) వుండాలని ఆశేవారు కొందరున్నారు. కాని అఖిలభారతహిందువులు వివాహవిషయములో ఏకవిధానం అవలంబిస్తే బాగుండునని తోచుచున్నది.

వేదములు ప్రపంచసొత్తు.

తిరువాన్కూరు మహారాజావారు దేవాలయములలో జన్మతఃహిందువులేగాక హిందూమతంలో కలిసినవారికి కూడ దేవాలయప్రవేశార్హత కలదని శాసించిరి. వేదములు ప్రపంచానికి సంబంధించినవని దయానంద సరస్వతి అన్నారు. వైశ్యులున్నూ స్త్రీలు కొందరు బ్రాహ్మణేతరులైయున్నారు. మంత్రములకు, మంత్రద్రష్టలైనవారికి (అధికారులైయున్నపుడు) అన్వేషణ ఎందుకు? ఇప్పుడు ప్రతివారు సమానహక్కులు కోరుచున్నారు. పెద్దలు యిట్టిపద్ధతిని ఆచరించినచో తక్కినవారు ఆచరించుటకు ప్రోత్సాహమిచ్చినట్టగును ఇది ఒకచరిత్రాత్మకమైన పెండ్లి వీరందరు యీవిధానమును అనుసరించవలెనని ప్రారంభ వాక్యములు చెప్పిరి.

ఈక్రింది విధముగ వధూవరులచేత పౌరోహిత్యం చెప్పిరి.

వరుడు: (మంత్రములుచెప్పి) తారాబలం, చంద్రబలం, వైశాఖశుద్ధ నవమియగు యీశుభదినం గోపాలురెడి అనుపేరుగల నేను యీమెగారిని (చి॥ సౌ॥ లక్ష్మీకాంతమ్మగారిని) వివాహము చేసుకొనుచున్నాను.

శ్రీ టి. రామిరెడ్డిగారిచే:—

తన కుమార్తెయగు చి॥ సౌ॥ లక్ష్మీకాంతమ్మగారిని ధర్మార్థ కామమోక్షములకు చి॥ గోపాలురెడ్డిగారికి యిచ్చుచున్నానని" వాగ్దానము చేయించబడెను.

వరునిచే...

"(పాణిగ్రహణ) ఆకాశం, పృథ్విజగత్తువలె స్థిరంగా, ఆచంద్రార్కంగా శాశ్వతముగ, నాగౌరవమును యీకన్యద్వారా లభించులాగున అభిలషించుచున్నాను.

ఓ! సౌభాగ్యవతీ! నాజీవయాత్రయందు నాయొక్క ధర్మార్థ కామమోక్షములను పరిపోల్పనీతోడ్పాటును వాంఛించుచున్నానని చెప్పుచూ వధువుచేతిని స్పృశించిరి.

వధువుచే...

"ఓనుభగా! మీరు నన్ను వాంఛించిన విధముగా నా మనోవాక్కాయకర్మములందు నిన్ననుసరించెదనని వాగ్దానముచేయుచు, సౌభాగ్యంకొరకు నీహస్తమును స్పృశించుచున్నాను.

మంగళసూత్రధారణము.

(పసుపుదారమునకు గుచ్చబడియున్న మంగళసూత్రమును వధువు మెడలో మంగళవాద్యాదుల మధ్య వరుడు కట్టెను)

(ఈలాంటిసమయాల్లో ఫొటోలు తీసుకొనే వారు జాస్తయిరి)

తలంబ్రాలు పోసుకొనుసమయమున గోపాలరెడ్డి తనతలపాగాపై తనభార్యకు సులభముగుండుట తలవంచుకొని తలంబ్రాలు పోయించుకొనెను. అప్పుడు సదస్యులు పెద్దగ నవ్విరి.

తరువాత భోజనాదులలో వధూవరులు హోమం చేసుకొనిరి. "మురవవలయందలి పౌరోహితుడు శ్లోకము చెప్పడంలో తడబడి మరచినారని గునుపాటి యానాదిరెడ్డిగారు పెద్దగా అరచిరి.

పౌరోహితుడు:—

"గృహస్థాశ్రమము సర్వవిధములైన పురుషార్థములు సఫలమగుటకు సాధనమైనది. సన్యాసమునకు స్థానములేదు జనకాదులకు మోక్షమిచ్చినది గృహస్థాశ్రమము. ఇందుకు గౌరవము ప్రధానమైనది. మీరిరువురు యిప్పుడు ఆట్టిగృహస్థాశ్రమములోనికి ప్రవేశించారు. మీరు ఒకరినొకరు భిన్నములుకాక ప్రేమించి గోపాలకృష్ణుని వలె సీతాపతివలె (వరుని ఉద్దేశించి) రాధను మాదిరిగాచూసిన (వధువు నుద్దేశించి) ఆమె నీయందు గోపాలకృష్ణుని చూడగలిగిన యాదియే ముక్తిసాధనము, అని దీవించిరి.

(మూడు శ్రీణమంత్రములలో వైవాహ్యములు పలికినందున అందరికి బాగా తెలియవచ్చినవి)

తర్వాత పెద్దలు వధూవరులను దీవించుట ప్రారంభమైనది.

"సభాసదులారా! మాగోపాలయ్య, చి॥ సౌ॥ లక్ష్మీకాంతమ్మ చిరకాలం ఆయురారోగ్య ఐశ్వర్యానందము అనుభవిస్తూ తమజీవితమును దేశసేవకై అర్పించెదరని ఆశీర్వదించిరి.

"భర్తకు కోపంవచ్చిన, భార్య నలుగురిలో ఆదరణ కొంతతగ్గుచూ, భార్యకు కోపంవచ్చిన భర్త కొంతతగ్గుచూ చేసిన సంసారములే స్వర్గతుల్యములు సమానత్వములు దూరమైపోవును. గౌరవంతోపాటుగా అనురాగంవుండదు ఒకరికంటే ఒకరు గొప్పయని అనుకొనిన పొరపాటుపడినవారవుదురు. భార్య భర్త ఏకస్వరూపులు.

ఉదా:— ఒకగదిలో భార్యభర్తలు కలసియుండగ, వర్షము కురియుచున్నందున గాలి కొరకు భర్త భార్యను కిటికీతలుపు తీయుమనగా వినూనమనకొనిన భార్య నీవెందుకు ఆపనిచేయుడదు? అని బదులుచెప్పినప్పుడు ఫలితమేమగును! ఇరువురు ఒకేపర్యాయం తలుపువిరవడం సంప్రాప్తమగును" అనిరి.

2-వ ఉదా:— అట్లే మరొకసంగతి భర్త భార్యను ఆ వెండిగిన్నెలోని పాలు త్రాగుటకు తెమ్మనగా సమానమని భార్యతేలపోక, నీవెందుకు తేచిపోయి తేకూడదు? నీభర్తకు జవాబిచ్చిన ఏమగును? భార్యాభర్త లిరువురు ఏకకాలం గిన్నెను తెచ్చి ఒకేపర్యాయం పాలు త్రాగడం సంభవిస్తుంది!

నేను యిలాంటివెన్నోఎన్నో 30 సంవత్సరాలుగపడి అనుభవంమీద చెప్పుచున్నాను. తమలపాకు తగవని, ఎరుపుపడ్డాగవని, భోజనవడ్డన తగవని యిలా ఎన్నోవస్తుంటవి. అన్నిసద్దుకొని యిరువురు [illegible] భర్తలు [illegible] కార్య, భార్య [illegible] [illegible] సర్వేశ్వరునితో [illegible] [illegible] ప్రార్థించుచున్నాను" (టి. రామిరెడ్డిగారు [illegible] గారికి పూలకండవేసిరి.)

మిగిలినది 6 వ పేజీలో చూడుడు.

* మంచి హోటలెక్కడ బాబూ *

నెల్లూరు ట్రంకురోడ్డులో నల్లపరెడ్డి సుబ్బారెడ్డి భవనంలో—

"క్షేమలవిలాస్" అనేహోటల్ అన్నివిధాలా

సౌకర్యంగా— శుచిగా— ఆరోగ్యంగా ఉంటుందని

వ్యవహరంటారు.

— వెతికో వేయడమెందుకు?

భోజనం	ఆదరం- సేవయ- వీటికి మించెటువంటిదా అక్కడ
ఫలహారాలు	ఉన్నవని ప్రజాభిప్రాయం—

మిగిలినది 6 వ పేజీలో చూడుడు.

కాంగ్రెసు- కార్మిక కర్షకులు.

—[*]—

మచనపల్లి ఆంధ్రరైతాంగ విద్యాలయమందు బి. టి. రణదేవ్‌గారి ఉపన్యాసము.

ఇతర దేశాలలాగానే మన దేశంలో కూడా కార్మికులు, రైతులు ఒకరికొకరు సహాయపడుతూ ఉమ్మడిగా పోరాడితే తప్ప ఏ ఒక్కరూ విజయం సాధించలేరు. ఈ విషయాన్ని మనం ఎప్పటికప్పుడు గుర్తుంచుకోవాలి. ఈ సూత్రాన్ని పట్టించుకోకుండా ఒంటరిగా పోరాడటం వల్ల ఎన్నో ఉద్యమాలు ఓడిపోయాయి. ఈ సూత్రాన్ని పట్టించుకోకపోవడం వల్లనే ఎన్నో ఉద్యమాలు ఓడిపోయాయి. ఈ సూత్రాన్ని పట్టించుకోకపోవడం వల్లనే ఎన్నో ఉద్యమాలు ఓడిపోయాయి.

ఈ సూత్రాన్ని పట్టించుకోకపోవడం వల్లనే ఎన్నో ఉద్యమాలు ఓడిపోయాయి. ఈ సూత్రాన్ని పట్టించుకోకపోవడం వల్లనే ఎన్నో ఉద్యమాలు ఓడిపోయాయి. ఈ సూత్రాన్ని పట్టించుకోకపోవడం వల్లనే ఎన్నో ఉద్యమాలు ఓడిపోయాయి.

1932—33 లో కాశ్మీర మొదలగు సంస్థానాలలోని రైతులు తిరగబడ్డారు. కాని పెద్దదెబ్బ తిన్నారు. జాతీయపోరాటంలో ముఖ్యబలహీనం ఏమంటే అందరూ ఒకేసారెండ్రాత్రిందనుండలేక పోతున్నారు. కారణాలు అనాటివాయకులు భవరంతులైపోండి. ఈ రైతులకు తగినప్రణాళిక యివ్వలేకపోయారు. ఇప్పుడో ఉద్ధతి మాదిరిపోతున్నది. కాంగ్రెస్ సామాన్యప్రజలతో సరాసరి సంబంధం కలిగించుకుంటున్నది.

ఇంకా మహోజానుభావులెందరో అవసరమంటే వీరంతా కార్మిక కర్షక ఉద్యమాల ద్రోహులని ప్రణాళికలిస్తున్నారు. అది ముఖ్య విషయం కాదు. సామ్రాజ్య వాదమును ఏమిటి? జాతీయవాదాన్ని ఛిన్నంచేయడం రైతు కూలీలు తిరుగుబాట్లను ఏంపాదించి ఉన్నపుడు మితవాదులు వాటిని ఎంచించి ఎపుడు జాతీయ పోరాటం విచ్ఛిన్నమవుతుంది. కాబట్టి యీరోజు ఎన్ని కష్టాలున్నా ఎంతకాలం పెట్టినా రైతు కార్మిక సైన్యాలు ఏర్పరచుకోవాలి. ఈ సూత్రాన్ని పట్టించుకోకపోవడం వల్లనే ఎన్నో ఉద్యమాలు ఓడిపోయాయి. ఈ సూత్రాన్ని పట్టించుకోకపోవడం వల్లనే ఎన్నో ఉద్యమాలు ఓడిపోయాయి. ఈ సూత్రాన్ని పట్టించుకోకపోవడం వల్లనే ఎన్నో ఉద్యమాలు ఓడిపోయాయి.

కాబట్టి యీరోజుల్లో రైతు పరమార్థం ఏ, ఈ పరమార్థానికి సామ్రాజ్యవాదాన్ని పారద్రోలడం కార్మిక సంస్థలతోడవటం మనకు కనిపించి పోవటమే. పోరాడటమే. పూర్తిచేసి ఎర్రజెండాను ఎగురవేయాలి. అదరంకోది పూర్ణస్వాతంత్ర్యాన్ని పొందాలి. కనుక యీరోజు రైతు ఉద్యమం బయలుదేరినా కూలీఉద్యమం బయలుదేరినా కార్మికులతోడవు తున్నాయి.

కనిగిరిలో ఇండ్లు కాలుట.

కనిగిరిలో సుమారు 600 యిండ్లుదాకా కాలిపోయినవి. మిడిల్‌స్కూలు బిల్డింగుకూడా అందులోయిమ్ము. జిల్లా మేజిస్ట్రేటుకారు వెంటనే కనిగిరి వెళ్లికి. పూలిలా త్రాగుటకు మంచి నీరు కూడా సరిగా దొరుకుటలేదు.

* * *

అఖిలభారత రైతుమహాసభ.

1-వ వేదిక నిర్ణయము.

తీర్మానములు.

(1) రైతులు అసెంబ్లీలో కార్మికసభ్యులను నిలబెట్టుటకు ముఖ్యంగా రైతుసభ్యులు సాధ్యమైనంతవరకు ప్రచారము చేయవలెనని రైతులకు విజ్ఞప్తి చేయుచున్నది. (2) రైతులు కొరతనివారణ కొరకు కనీసకార్యక్రమములు జరుపుట అనుచితము. (3) జమీందారీ పద్ధతి రద్దుచేయుటలేదు. వ్యవసాయదారులు, రైతులు, పాలకులు కూలీలు మున్నగువారు తీరనున్న బాకీలన్నిటిని రద్దుచేయవలెను. (5) అసామీలోను, రైతాంగంలోను, గారీభూమి, మధ్యతరగతి భూమి, దున్నేభూమి, వీటిలో చోంకాపద్ధతిని రద్దుచెయ్యవలెను. (6) రైతులనుండి వసూలు చేయవలసిన బాకీలు తీర్చుటకు రైతులు ఏ ఒక్కరూ ఆత్మహత్యలు చేసుకోవడం. గాంధిగారు రైతుపక్షపాతి కార్యక్రమములు ఉద్దేశములను నిరసించుట అనుచితము (7) జమీందారుల నన్నిటిని వెంటనే కొరతనివారణ కార్యక్రమంలో పాల్గొనవలెను (8) ఇవన్నియు సర్వసామాన్య నిర్ణయమునకు రైతులు తీర్మానములు చేయవలెను. (9) రైతుల ఫెడరేషనును తీవ్రముగా పరిపుష్టిచేయవలెను (10) సైమన్‌కమీషనువారి కందరికిని ఓటింగు హక్కుండవలెను. వారిదేశమునకు వెళ్ళిన సభ్యులందరి పరిపూర్ణ సహకారమును మనదేశమునకు తగిన రాజ్యాంగమును నిర్ణయించవలెను.

జమీందారీ విచారణ.

చిత్రగుప్తుడు.

మద్రాసులో ఏప్రిలు 20 వ తేది నుండి 11 × మొదలు 30 తేదిరాత్రి 8 గంటల 1½ నిమిషంల జమీందారీవిచారణ సాగింది.

* * *

అధ్యక్షులు ప్రకాశంపంతులు ఆయికి అసవసానికి జమీందారులు సదా కృతజ్ఞులుగా ఉండాలి.

* * *

మేనెల 20 తేదినాడు యీ కమిటీవారు సమావేశమై జరిగిన విచారణనంతా సూచి యేమిచేయ్యాలో కార్యక్రమం నిర్ణయించుకొంటారట.

* * *

రైతులపాత్యం చాలాభాగం పూర్తి వెనుక జమీందార్లసాత్యం ప్రారంభి జమీందార్ల పక్షంవారు కొందరు వక్తల్లో యించారు మొత్తం పాత్యాలమ గనుంచి అవసరసలహాలు చెప్పడానికి.

* * *

ఆంధ్రరాష్ట్ర జమీందారీ కాంగ్రెసుపక్షము పక్షానికి ఆంధ్ర జమీందారీ పక్షానికి పంచాయితీ సంఘాలు జమీందారీ సేవకులు జమీందారీనుండి బ్రతుకుదామని జమీందారీ రైతులు వీరికి బ్రతుకులేకుండా చేసి తీర్మానించిన వాటినుండా చూడాలి.

* * *

విశాఖపట్నం బోర్డులో కార్మికులకు ఓటింగు ఎక్సటెన్షన్ కల్పించుటకై ఆ రైతుపక్షపు పెద్దలు వోజనమేందుకు కొంత చిక్కుపడ్డారు. చివరకు అందరుకల్సారు లేండి.

* * *

కాళహస్తిశాలూకా కాంగ్రెసు సంఘం నిద్రపోయిందో? అరిచోయిందో? కాని వారేమాత్రం శ్రద్ధచూపుచుండకపోవడం మూలాన సకలపండాలనుకొన్న ఆకర్షణీయమైన కాళహస్తి శాలూకా పాత్యం సభ్యంగా సాక్ష్యంలేపోయింది. చివరకిపాల్లో కొందరు రైతులాల్చి వెనకోగాడం చాలాలు చేశారు లేండి.

ఏ కారణమునను జరిపారాధికారాన్ని అందిపుచ్చుకొన్న వీరిలోనుండి ఏం గమనిస్తారన్నా? అని మనిలాయిపి రీమ్‌పోండం కాలా అవసరం.

ఆంధ్రాటాకీస్ వారి రెండవ చిత్రం

మోహినీ భస్మాసుర

* తెనుగు టాకీ *

దర్శకత్వం
సి. పుల్లయ్య

అసమాన తారాగణం!

దాసరి
కోటిరత్నం.

పుష్పవల్లి
("చల్ మోహనరంగా"లో నాయకి)

తుంగల
చలపతిరావు

ఏ. వి. సుబ్బారావు.

నాగరాజ సుమారి

మైమరపించు మేటిపాటలు!
హాస్యమొదపించు
అతిమోహన నృత్యాలు!!
అనందాబ్ధి
నోలలాడించు
అపూర్వ సుందర
ప్రకృతి దృశ్య !!!

Sole Distributors
LONDON FILM EXCHANGE
184
MOUNT ROAD MADRAS.

జమీన్ రైతు

20—5—38.

ఫెడరేషను

ఇంగ్లండు కామన్సు సభలో సారెన్సనుగారి ప్రశ్నకు ఇండియా సహాయ కార్యదర్శి ప్రత్యుత్తరమిచ్చుచు ఫెడరేషన్ సన్నాహములలో మార్పేమియు నుండదని తెల్పిరి. పెషావరులో రాజప్రతినిధిగారు వుపన్యసించుచు ఫెడరేషనును అమలులోనికి తెచ్చు సన్నాహము యిప్పుడు పరిపూర్తి కానచ్చుచున్నదనిరి. వీరిపలుకులుమాడ బ్రిటిషు ప్రభుత్వంవారు మంచిసమయం చూచి ఫెడరేషనును చొప్పించ జూచుచున్నట్లున్నది.

జనవరి తే 25 దీన లోధియన్ ప్రభువు ఢిల్లీయందు ఉపన్యసించుచు రాజ్యాంగచట్టములోని ఫెడరేషన్ విధానములో భారతీయులు వాంఛించు ముఖ్యమార్పు లేవియు జరుగజాలవని స్పష్టముగ తెలిపియుండిరి.

మాంచెస్టరు గార్డియను పత్రిక రాజప్రతినిధి పెషావరు ఉపన్యాసముపై విమర్శించుచు కొన్ని మార్పులతో ఫెడరేషను అంగీకరింప బడవచ్చునని సూచించుచున్నది. కాని యీ సూచన భారతీయులకు ఎంతమాత్రమును అంగీకృతము కానేరదు.

నూతన ఇండియాచట్టము బలవంతముగ నెత్తినపెట్టబడినదని ఇండియా ఘోషించుచున్నది. ఫెడరేషను అంగీకృతము కానేరదని శాసనసభలలో తీర్మానములు గావింపబడి యుండెను. ఎట్టి చర్యనైనను అవలంబించి ఫెడరేషనును ప్రతిఘటించవలెనని కాంగ్రెసు మహాసభవారు నిర్ణయించి యుండిరి. దేశమందలి రాజకీయ, సాంఘిక, ఆర్థిక పారిశ్రామిక, వాణిజ్య వివిధసంస్థలన్నియు ఫెడరేషను పట్లవిముఖత వెల్లడించే యున్నవి. కాని యీ ప్రతిఘటన బ్రిటిషువారి చెవులకు వినబడుట లేదా? వినబడుచున్నది. కాని ప్రతిష్ట యనునది పెనగులాడుచున్నది.

కాంగ్రెసు వయోజన నియోజకాధికారముతో నేర్పడిన కాన్సిట్యుయెంటు అసెంబ్లీ నిర్ణయము ప్రకారము ప్రభుత్వవిధానముండవలెనని కోరుచున్నది. ఈ కోర్కె అంగీకరింప బడునంతవరకును ఇండియాయందు సంతృప్తి యుండజాలదు.



"మోహినీ-భస్మాసుర"లో మోహినీ పాత్రధరించిన మిస్. పుష్పవల్లి.

బ్రిటిషు ప్రభుత్వంవారు కేవలం ప్రతిష్టనే దృష్టియందుంచుకొనక భారతీయుల కోరికననుసరించి ప్రభుత్వ నిర్మాణముయందు కొన్నిమార్పులు గావించుట అత్యవసరం. రాష్ట్ర శాసనసభలయందు ఫెడరేషనుగూర్చి గావించబడిన తీర్మానములు త్రోసివేసినచో అశాంతిని పెంపొందించనటుల యగును. త్వరలోనే రాజప్రతినిధిగారు ఇంగ్లండుకు పోవచ్చును. వారైనను ఇచ్చటి పరిస్థితులను వున్నదివున్నటుల దెలిపి, ఫెడరేషను విధానమందు మార్పును కలుగజేయుట ఇంగ్లాండు, ఇండియా మైత్రికి ఎంతయు అవసరము.

నెల్లూరు మునిసిపల్ రంగము.

రాష్ట్రకార్యదర్శి విచారణ

నెల్లూరు మునిసిపల్ రంగంలో కలిగిన అల్లకల్లోలము గురించి విచారించుటకై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ ప్రధాన కార్యదర్శిగారగు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యచౌదరిగారు 19 తేది నెల్లూరుకువచ్చిరి. 18 మంది కాంగ్రెసు మునిసిపల్ సభ్యులును, జిల్లాసివిక్ బోర్డు. టవున్ సివిక్ బోర్డు వారందరు టౌన్ హాలులో సమావేశమైరి. బ్రహ్మయ్యగారు రహస్యంగా విచారణ, స్టేటుమెంటు గావించుచుండగా ఎ. సి. సుబ్బారెడ్డిగారు ఆక్షేపించి బహిరంగవిచారణ జరగాలనిరి. మధ్యాహ్నంనుండి రాజాగారి కళాశాలలో బహిరంగ విచారణ జరిగింది. కాంగ్రెసు సభ్యులందరు తప్పులోనివ ప్రవర్తించిరిగనుక 18 మంది సభ్యులు రాజీనామా నొసగవలెనని కోరిరి. కొందరు సభ్యులు అఫిషియల్ గా కాగితం పంపమని కోరిరి. ఇంతవరకును అటువంటిదేదియు రాలేదు.

రు 10 లకు రేడియో

కరాచీలో హంసరాజ్ "వైర్లెస్" గారు పెట్రోలు మొదలగు తైలము లవసరములేకయే తెలుగురును శక్తిగామార్చి దానితోనడిపెడి మోటారును సృష్టించిరి.

తగిన అవకాశ మొసంగినచో 100 మైళ్ళ దూరమువరకును వినబడెడి రేడియో సెట్లను పదిరూపాయలకు తయారు చేయగలనని చెప్పుచున్నారు.

మునిసిపల్ ఎన్నికలు.

చిత్తూరు, నెల్లూరు, గుంటూరు పట్టణముల మునిసిపల్ అధ్యక్షుల ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోయిరి.

బందరు, కర్నూలు, గుడివాడ, కడప, ఆదోని నగరములందు కాంగ్రెసు అభ్యర్థులు పోటీ చేయలేదు. ఆంధ్రరాష్ట్రములో 17 మునిసిపాలిటీలయందు కాంగ్రెసు అభ్యర్థులు గెలుపొందిరి.

ఆయాసంఘములకు ఎన్నుకొనబడినవారు.

శ్రీకాకుళం

సి. నరసింహం యం. యల్. ఎ. చేర్మను (కాం)
బి. శంకరనారాయణశెట్టి వైసుచేర్మను (కాం)

కాకినాడ

రామసోమయాజులు చేర్మను (కాం)
వి. రామాంజులయ్య వైసుచేర్మను (కాం)

రాజమహేంద్రవరము

ద్రావిడి లింగరాజు చేర్మను (కాం)
యస్. పోతురాజు వైస్ చేర్మను. (కాం)

ఏలూరు

డాక్టర్ హెచ్. వి. జోగయ్యశర్మ చెర్మను (కాం)
బి అప్పలస్వామి వైసుచేర్మను (కాం)

హిందూపూరు

యం. యస్. అశ్వర్థనారాయణయ్య చేర్మను (కాం)
క. రఘునాథరావు వైసుచేర్మను (కాం)

ఒంగోలు

ధారా గోపాలశాస్త్రి చేర్మను (కాం)
పి. వెంకటసుబ్బయ్య వైస్ చేర్మను (కాం)

నరసారావుపేట

పి. సుబ్బారావు చేర్మను (కాం)
యం. పూర్ణచంద్రరావు వైసుచేర్మను (కాం)

తిరుపతి

సి. శ్రీనివాసులుశెట్టి చేర్మను (కాం)
యం. శ్రీనివాసాచారి వైసుచేర్మను (కాం)

విశాఖపట్నం

యం. కట్టారిరామరెడ్డి చేర్మను (కాం)
యస్. యస్. త్యాగరాజశాస్త్రి వైసుచేర్మను (కాం)

తెనాలి

రావి సత్యనారాయణ చేర్మను (కాం)
జనాబు వాహాబుసాహెబు వైస్ చేర్మను (కాం)

శ్రీకాళహస్తి

క. లింగమూర్తి చేర్మను (కాం)

విజయనగరం.

పి. వీరభద్రస్వామి ఎం.ఎల్.ఎ. చేర్మను (కాం)
డా॥ వై. రామయ్య వైసు చేర్మను (కాం)

పెద్దాపురం

మహమ్మదు అబ్దుల్ కరీంసాహెబు గారు (కాం)

గుంటూరు.

టి. బాలయ్య చేర్మను (స్వతంత్ర) పి. వెంకటప్పయ్య వైసు చేర్మను. (స్వ) కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోయిరి.

నెల్లూరు.

ఎ. సి. సుబ్బారెడ్డి చేర్మను (కాం) పి. సుబ్బయ్యశెట్టి వైసు చేర్మను (కాం) కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోయిరి.

చిత్తూరు.

జి. గురప్పనాయుడు చేర్మను. (కాం) వైసుచేర్మను ఎన్నిక జరగలేదు. కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోయెను.

మచిలీపట్నం

క. వి. రమణయ్యనాయుడు చేర్మను (స్వ)
యం. యం. శాకిసాహెబు వైసుచేర్మను (స్వ)
కాంగ్రెసు అభ్యర్థి పోటీ చేయలేదు.

గుడివాడ

టి. సీతారామబ్రహ్మం చౌదరి చేర్మను. (స్వ)
వై. సుదర్శనరావు వైసుచేర్మను. (స్వ)
కాంగ్రెసు అభ్యర్థి పోటీచేయలేదు.

కడప

వి. శేషయ్య శ్రేష్టి చేర్మను (స్వ)
జనాబుసయ్యదు అహమదుసాహెబు వైసు చేర్మను. (స్వ)
కాంగ్రెసు అభ్యర్థి పోటీచేయలేదు.

ఒరిస్సాకు ఇండియన్ గవర్నరు

ఒరిస్సా గవర్నరు సర్ జాన్ హబ్బరుగారు త్వరలో సెలవుమీద వెళ్లెదరనియు, వారిస్థానే భారతప్రభుత్వ విద్యాశాఖాంగసభ్యుడు సర్. జగదీశప్రసాదుగారు నియమింప బడవచ్చుననియు తెలియుచున్నది.

నెల్లూరు రోడ్లమీద కాలినడకన పోవువారు రోడ్లకు ప్రక్కవైపులనే పోవలెగాని మధ్యభాగమున నడువరాదని పోలీసువారు టాంటాం వేసిరి.

* * *

నెల్లూరు ఆంధ్రసభ ఉపాధ్యక్షులగు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు మరల మునిసిపల్ చేర్మనుగ ఎన్నుకొనబడినందులకుగాను సభవారు 20 తేది విందొసంగిరి.

సైనిక శిక్షణను చార్జిలోనున్న పోలీసు సబ్ యిన్స్పెక్టరుల అజమాయిషీలో గ్రామీణ వ్యాయామములను జరుపుటకు మద్రాసు ప్రభుత్వమువారొక విధానమును అమలులో పెట్టుటకు ఉత్తరువిచ్చియున్నారు.

* * *

స్వామి వెంకటాచలం శెట్టిగారు ఢిల్లీ అసెంబ్లీ సభ్యత్వమునకు రాజీనామాయిచ్చిరి.

* * *

బెంగుళూరునుండి ప్రకటింపబడు చుండిన 8 కన్నడపత్రికలకు ఇటీవల అపుచేయబడిన సెక్యూరిటీ తిరిగి యివ్వబడెను.

స్వరాజ్యము భారతీయుల జన్మహక్కు

కాంగ్రెసు అధ్యక్షుడు సుభాసు చంద్రబోసు.

కాంగ్రెసు అధ్యక్షుడు [illegible] [illegible] మన పోరాటము [illegible] బాధాపడి యున్నది. మన పాషాణము [illegible]. మనము వీటన్నిటికన్నా [illegible] అతిరహస్యముతో [illegible] యున్నారు. [illegible] పని చేయుటకు మనకు గుండెలు చాల గట్టిగా నుండవలెను. మన ఎత్తులు మారవచ్చును. మన [illegible] మారవచ్చును. కాని లక్ష్యమెప్పుడు ఒకటే. మన బలమే మనకు రక్ష. మన అంతరాత్మయే మనకు మార్గదర్శకము. ఇప్పుడు మన పోరాటము ద్వితీయముగా యున్నది. ఈ పోరాటమువలన కలుగు ఫలితము లోకోపయోగముగా యున్నవి. భారతీయులకు మూఢ విశ్వాసములందు నమ్మకములేదు. ఆంగ్ల రాజకీయజ్ఞుల దయాధర్మ భిక్షముపై భారతీయులాధారపడరు. తమ జన్మహక్కుగ స్వరాజ్యమును భారతీయులు కోరుచున్నారు. ఆంగ్లేయులివ్వకతప్పదు.

సామ్యుయల్ ప్రభువు సలహా

ఇండియాకు అధినివేశ స్వాతంత్ర్యము త్వరలో నియ్యవలెను.

ఇండియాలోని పరిస్థితులను గురించి సామ్యుయల్ ప్రభువు ఒక మెమోరాండమును వ్రాయుచున్నారు. దీనిని వీరు ప్రధానికి, మరికొందరు మంత్రులకు, ఇండియా కార్యదర్శికి పంపెదరు.

ఇందు వీలయినంతత్వరలో బ్రిటిషు ప్రభుత్వమువారు కాంగ్రెసు నాయకులతో సంభాషణలు జరిపి ఫెడరల్ విధానమును మార్చుకొని, ఇండియాకు అధినివేశ ప్రతిపత్తినివ్వవలెనని సామ్యుయల్ ప్రభువుగారిసలహా. ఈవిషయమున ఆలస్యము చేసిన రెండిల కష్టములు అధికమవుననిరి. కాంగ్రెసుయొక్క బలమును బ్రిటిషు ప్రభుత్వంవారు గుర్తించుట మంచిదని వీరిసలహా.

కౌలుదార్ల హక్కులు.

అబద్ధపు ప్రచారము.

కౌలుదార్లకు హక్కులిచ్చే బిల్లువచ్చున్నదని గవర్నమెంటు గ్రామాల్లో అలజడిగా నుంది కృష్ణాజిల్లాలో కౌలుదార్ల కెవ్వరు భూములిచ్చుటకు భయపడుచున్నారు. ఇది శుద్ధఅబద్ధము. ఇట్టి ప్రయత్నములేమీలేవు.

అయితే జమీందారీలలో మాత్రము కౌలుదార్లకు హక్కులిప్పించి రైతులకు - కౌలుదార్లకు పరస్పర ద్వేషంరగుల్కొల్పి తామొక పక్షాన్ని చేపట్టడానికి జమీందార్లు ప్రయత్నిస్తున్నారు. జమీందారీ పద్ధతి తొలగిస్తేగాని కౌలుదార్ల హక్కులకూర్పి ఆలోచించడానికి వీలులేదని రైతులు చెప్పుచున్నారు. ఇంకమాత్రం రైతులు భూమిపడి భూములను కౌల్కకు ఇవ్వనంతా కౌలుదార్లను అల్లాడించవద్దని రైతులకు హెచ్చరించుచున్నాను.

—ఒక రైతు.

స్వామి సహజానంద సరస్వతిగారు.



అఖిలభారత రైతు సంఘాధ్యక్షులు.

ఫెడరేషన్ సన్నాహము.

ప్లాసీప్రభువు.

ఇటీవల గాంధిమహాత్ముడు రాజప్రతినిధితో ఏమిమాట్లాడెనో తెలుపవలసినదని కామన్సు సభలో పార్సన్సగారు ప్రశ్న వేయగా ఇండియా కార్యదర్శి జవాబిచ్చుచు ఫెడరేషన్ సన్నాహములలో మార్పేమియు నుండదని తెల్పిరి.

* * *

రాజప్రతినిధి.

రాజప్రతినిధిగారు పెషావరులో ఉపన్యసించుచు ఫెడరేషనును అమలుచేయుటకొరకు దీర్ఘకాలమునుండి జరుగుచున్నపని యిప్పుడు సమాప్తమగుచున్నదనిరి.

* * *

మాంచెస్టరు గార్డియన్ పత్రిక

ఇంగ్లాండున వెలువడు మాంచెస్టరు గార్డియన్ పత్రికయందు 28 తేదీన సంపాదకీయమున యిటుల వ్రాయబడెను:—

ఇండియా ప్రభుత్వశాసనము భారతదేశముపై బలవంతంగా ప్రవేశపెట్టబడింది. బలవంతంగా యీ రాజ్యాంగవిధానమును తమతలలకు చుట్టుచున్నారను భావముచే భారతీయులు తమ యిష్టానుసారము రాజ్యాంగవిధానము నిర్ణయించుటకుగాను ప్రజాప్రతినిధి పరిషత్తుకై ఆందోళన చేయుచున్నారు......నిష్పక్షపాతముగు దర్శలవలన ఫెడరేషనుకూడ మార్పవీలగును... బ్రిటిషు ప్రభుత్వంవారు విజయశైలితో మొదట సంకల్పింపబడిన ఫెడరల్ రాజ్యాంగవిధానమును నిష్కర్షగా యిపుడు అమలుపరచుట యొకవేళ వీలుకానిపక్షమున గతపంవత్సరముందు జరిగిన విషయములవలన గ్రహించును.

వర్కింగుకమిటీ కోరడా

సాంబమూర్తిగారి రాజీనామా నిరాకరింపబడుట.

మద్రాసు అసెంబ్లీ అధ్యక్షులగు శ్రీ॥ బులుసు సాంబమూర్తిగారు రాజీనామా యిచ్చుటకు భారత కాంగ్రెసు వర్కింగుకమిటీవారి అనుమతి కోరెను. ఈవారమున బొంబాయిలో సమావేశమైన వర్కింగుకమిటీవారు సాంబమూర్తిగారిని బొంబాయికి పిలిపించి స్వయముగ వారినివిచారించి అసెంబ్లీలో 200 మంది సభ్యులతో మాత్రమే [illegible] కాంగ్రెసువారితో కలసి పనిచేయుటకు స్వేచ్ఛ కావలెననియు, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర విషయమున ఇంగ్లాండుకు రాయబారము నడపవలెననియు సాంబమూర్తిగారు కార్యసంఘసభలో తెలిపిరి.

ఆంధ్రదేశమునందలి కాంగ్రెసు నాయకులలో ప్రఖ్యాతులగు వారెవ్వరైన రాయబార వర్గము ఎందుండు నెడల కాంగ్రెసుయొక్క ప్రతిష్టకు భంగము కలుగునుగాన అట్టివారెవరును ప్రతినిధులుగా వెళ్ళకూడదనుగాన సాంబమూర్తిగారు అధ్యక్షపదవికి రాజీనామా నిచ్చినను కాంగ్రెసులో నాలుగు అణాల సభ్యుడుగా నున్నంతకాలమును యీ రాయబారవర్గంలో చేకరు ఇంగ్లాండు వెళ్ళకూడదని వర్కింగు కమిటీవారు నిర్ణయించిరి. అధ్యక్షపదవికి రాజీనామా నీయకూడదనిరి.

ఇండియాలో మోటారుపరిశ్రమ

ఇండియాలో మోటారు పరిశ్రమను స్థాపించుటకుగల అవకాశములను మద్రాసు ప్రభుత్వ [illegible] పరిశ్రమశాఖా మంత్రిగారగువారు [illegible] చుచున్నారు. ఇతర రాష్ట్రాలమంత్రులతోను సుప్రసిద్ధ పరిశ్రమవేత్తలగు సర్. ఎం. విశ్వేశ్వరయ్య మొదలగువారితోను ఉత్తరప్రత్యుత్తరములు శ్రీ॥ వి. వి. గిరిగారు జరుపుచున్నారు.

"రైతు ఘోష"

కష్టించు మాకెలని - కలువారెమోకేరు
పోషకుల కెల్లరకు - పోఖ్యంబులారెము
దారిద్ర్యపాత్రులై - దాహాతురులమై
ధనికశాప్యపులక - కపీయింపలేము
భూసాధ్యములందను - భోగలాలసులైరి
కష్టపడు రైతులకు - భూవాక్కులేవాయె
దేవుడని దైవము - మాధుర్యమునుండ
పోలీసుదార్లంత - రౌద్రాకారు
సామ్రాజ్యవాదంపు - శృంఖలాల్ వేసింది
సామ్యవాద మెరుపులు - సౌఖ్యంబులానబొర్సు
లంచగొండెలెనము - పోలీసుగుండాగాలు
నిర్మూలమొసరించి - ఆనందపడుదాము
అణిగియుండ సహించు - అగ్రిహాల్ తోటిగారె
అప్పులబాధలు - అణచివేయ్యారె
అడవుల బాధలు - అభుక్తపోవారె
అంటరానితనాన్ని - మంటగల్పారె.

నీగసుపై బ్రిటిషువారి అవ్యాజానురాగము.

బ్రిటిష్‌పార్లమెంటు ప్రభువుల సభలో విదేశాంగ వ్యవహారములు అబిసీనియా రాజ్యము నీగస్ చక్రవర్తి విషయము ప్రస్తాపనకురాగా లార్డ్ ప్రభువొకరు సూచనగావించెను. అబిసీనియా దేశంలో కొంతభాగమును ప్రత్యేకించి, ఆరాజ్యమును ఇటలీ ఆధిపత్యమునకు లోబడి నీగస్ చక్రవర్తి స్వతంత్రముగ పరిపాలించుటకు అంగీకరించవలె ముసోలినీ సమ్మతింపవచ్చును; ఇందుకు ప్రయత్నించుట మంచిదనిరి కాంటర్‌బరీ ఆర్చిబిషప్ యీసూచనను బలపరచిరి.

కాంగ్రెసుకు భూదానము.

అనకాపల్లి పురపాలక సంఘాధ్యక్షుడు కొణెదల రంగమూర్తిగారు కాంగ్రెసుపక్షమున ఎన్నికయయ్యెను. రు 15 వేలు విలువకల తన గృహమును కాంగ్రెసునకు దానముచేసెను.

6 గురు కవల పిల్లలు.

బర్మాలో పెగూయందు జిల్లాలో బర్మా [illegible] గాని భార్యకు 6 గురు కవల పిల్లలు పుట్టిరి. 3 గురు బాలికలలో ఒక బాలిక చనిపోయెను మిగిలిన వారందరు సుఖంగాయున్నారు.

జమీందారును రైతులుచ [illegible]

నీరూలీ గ్రామ జమీందారుగారు [illegible] సింగు కిరిండాగారు కిస్తు [illegible] రైతులు కిస్తులు చెల్లించుటకు నిరాకరించి [illegible] కొట్టి చంపిరని తెలియుచున్నది.

మొదటి పేజి కొరవ.

యున్నను కాంగ్రెసు నాయకులు యీవిషయమున మక్కువతో ఆశ్రద్ధగానున్నారు. యిటులైనకూడా కాంగ్రెసు నాయకత్వ పద్ధతిలో అతిరంగముపెడల రయితుల యెడమన కాంగ్రెసు [illegible] కలుగునని నేను హెచ్చరించుచున్నాను. రైతులకు కాంగ్రెసు పట్ల నిజమైన [illegible] కారణముకూడా [illegible] తొలగిపోవుచున్నది. [illegible] కుటుంబ భూస్వామి [illegible] కాంగ్రెసు నాయకులు గుర్తించుట కాలమిదిది.

[illegible]

శ్రీ గోపాలురెడ్డిగారి వివాహ మహోత్సవము

4-వ పేజీ కొరవ.

విద్యుత్తు దీపాలు జరిగెను. ఇదంతా యాక్ట్ అంతర్జాతీయ శ్యక్షపోరంగా వుండనిపించింది.

వివిధ రాష్ట్ర ప్రధాన మంత్రులు ప్రకాశం, విజయలక్ష్మి పండిత్, కృపాలినీ, పటేలు, పిఠాపురం యువరాజా, మద్రాసు గవర్నర్, పి. విజయరాఘవాచారి, ఇన్స్పెక్టర్ జనరల్, గార్లు, యీ మొదలైనవారు యింకా ఎంతోమంది ఆల్ ఇండియా వారు రాజాలవారి వివాహానికి ఆశీర్వాదములు పంపిరి.

వింధు రాత్రి 8 ఘం॥లకు

పెద్దలైనవచ్చిన వారంతా అంగ్లేయ విధివిధానములో [illegible] షుమారు 10000 మందికి సరిపడ కలుగునటుల కుర్చీలు, టేబిల్సు, ఏర్పాటుచేయబడినవి. టేబిల్‌మీద ఒక తెల్లగుడ్డ, ప్రతిఒక్కరికి ఒక అరటిఆకు, పేపరు నాప్కిన్లు, ఒక గ్లాసు నీళ్లు, వుంచియుంచబడెను. మంత్రులు ఎక్స్‌పర్టులు, దంపతులు వెంటరాగా హాల్లోనికి రాగా అతిథులు మాదరాసు క్లబ్‌వారు వడ్డన ప్రారంభించిరి. 17 వస్తువులు సిటీమర్యాద ననుసరించి మాదరాసు క్లబ్‌వారు వంటచేసినను, నాలోటి వారికి అభిరుచించలేదు 0-4-0 ల భోజనమే బాగుండునని అనిపించెను. విటమిన్‌రసం, కాఫీ, ఐస్‌క్రీం, లిప్టన్ టీ మొదలైనవి వచ్చినవి. సిటీవారుమాత్రం బాగా ఆరగించిరి. భోజనసమయమున సంగీతముండెను.

విందు అయినతర్వాత శ్రీ చి॥ గోపాలురెడ్డి గారు అతిథులనందరిని కరస్పర్శచేసిరి.

గోపీనాథుని నాట్యము.

విందుకు వచ్చినవారంతా గోపీనాథుని డ్యాన్సు చూచుటకు వచ్చిరి. రాత్రి 12 ఘంటలవరకు జరిగెను. శ్రీ గోపీనాథ్ తంగమణి, లక్ష్మీనారాయణ నృత్యము చేస్తూవుంటే నిజంగా ఆదైవత్యము వారిరువురిలో మూర్తీభవించినది. వేటగాని డ్యాన్సు, నెమలి డ్యాన్సు, శివపార్వతీ డ్యాన్సు ప్రేక్షకుల మన్ననలను బడసినవి.

గోపీనాథుకు పొందూరు ఖద్దరువస్త్రాలు, తంగమణికి చెంగిగిన్నెయు గోపాలరెడ్డిగారు బహూకరించిరి.

రాత్రి 12 ఘంటలకు అందరు నిద్రించిరి.

—ఇంద్రగంటి సుబ్రహ్మణ్యాం.

వెంకటగిరి ఎస్టేటు సాక్ష్యాలు.

జమీందారీ విచారణసంఘం ఎదుట ఎస్టేటువారి అనుకూలంగా సాక్ష్యం యిప్పించడానికి యీ క్రిందివార్ని తోడుకవచ్చారు.

1. కాలాయపల్లె, రామి సుబ్బానాయుడు.
2. నగటూరు, చెల్లం ధర్మానాయుడు.
8. చింతమనాడు, అమాసుబెంగారెడ్డి
4. ఒత్తుకుల్లాం, మల్లు రాఘవరెడ్డి

ఇంకా కుప్పాకాశీరాలకట్ట కావలసినంత:—

వెంకటి మర్యాదచేత బహిరంగసాక్ష్యం యిప్పించాలని చూచారు. సాక్ష్యంగా [illegible] మెమోరాండం దాఖలు చేయించారట [illegible] చాముగారు వాటి సారాంశం తెలియును. [illegible] వారి ప్రయత్నములనుబట్టి మాత్రే నేటికిన్ని మీద పెత్తనం జమీందారుకుండాలనీ, [illegible] గ్రామపంచాయతీల కిందనుండకూడదని [illegible] ఇంకా దైన విషయాలు కొన్ని యుండునని [illegible]

గంపలగూడెం ఎస్టేటు చిత్రాలు.

గంపలగూడెం జమీందారీలో పాలేరుకి జీతం నెల 1 కి నెలంత కష్టపడ్డందుకు షుమారు రు 2-8-0 వుండును. దానిగాక పుట్టి తీర్వాలు ఇచ్చేదని నెల 1 కి రు 1-4-0 మనుషులకు గిట్టును. మొత్తం పాలేరుకు నెల 1 కి జీతం రు 8-12-0 గిట్టును. యిందులో జరిమానాలని వాగాలని మినహాయించుకొని నెల 1 కి రు 1-4-0 కు తక్కువవుండదు. మినహాయింపులుపోను యేపాలేర్లకుగాని నెల 1 కి నికరంగా రు 2-8-0 లు కంటె హెచ్చుగా గిట్టదు.

ఈ స్వల్ప జీతంతో జీవితం గడుపలేక ఈ సంవత్సరం చింతలపాడు ఎదుళ్లపాడు కమతముల తాలూకు పాలేర్లు 32 మంది చిట్టేలపాలేర్లు 18 మంది మొత్తం 45 మంది జమీందారీగారిని నెల 1 కి రు 7-8-0 జీతం చొ॥ గాని లేదా నెల 1 కి రు 6-4-0 జీతం మామూలు ప్రకారం తీర్వాలు యిస్తేనే గాని పాలేర్లుగా యుండలేమని చెప్పగావారు కోరిన ప్రకారం ఇచ్చుటకు జమీందారు గారు నిరాకరించినందున పాలేర్లు అందరు చాలించుకొనిరి. చిట్టేలలో మాత్రం ఇతరులు కొందరు నెల 1 కి రు 5-0-0 చొ॥ యిస్తే జీతంకు వుంటామని చెప్పగా సరే వుండమని చెప్పి వారిచేత ఖరారు నామాలను మూప్పావలా స్టాంపులపైన వ్రాయించుకొనినారు. ఖరారునామా వ్రాయించుకొనునప్పుడు వారితో రు 30-0-0 లు ఇప్పుడు ఇచ్చునట్లున్నూ మిగిలినది నెల 1 కి రు 2-8-0 చొప్పున యిచ్చెదమని ఖరారు నామా వ్రాయిస్తూ యున్నామని చెప్పి ఆఖరారు నామాలో మాత్రం పైవరకులే గాక పంటచేలకు గాని పంటకుప్పలకు గాని బీడ్లకుగాని యెట్టి ధనమైనష్టము రాకుండా కాపాడగలవారము. అగ్ని వలనగాని చోరులవలనగాని ఆ నష్టమునకు మేమే బాధ్యులమని వ్రాయించి యీ విషయం మాత్రం వారలతో చెప్పకుండా నిశానీలు చేయించుకొనినారట. తర్వాత క్రొత్తపాలేర్లు యీ విషయం తెలుసుకొని అగ్నివలన గాని చోరుల వలనగాని ఆసే వరకు మాకప్పుడల గాదనియు ఆ వరకును తీసివేయవలసినది అలా తీసివేయని యెడల మేము చాలించుకొనెదమనగా ఆ వరకు తోసివేయబడదనియు, మీరు చాలించుకొనే యెడల సంవత్సర జైలు అనుభవించవలెననియు వారలను బెదరించు చున్నారు. చింతలపాడు, ఎదుళ్లపాడు కమతంలకు మాత్రం తక్కువజీతం లకు యెవరు పాలేర్లు కుదరకపోవుటచేతను వున్న పాలేర్లు చాలించుకొని యుండుటచేతను ఆ కమతం పశువులనుకూడా కాయువారు దొరక నందున గంపలగూడెంనుండి మనుష్యులను పంపి గొడ్లను యిప్పటివరకు కాయించుకొనుచున్నారు. యిక మీద అపశువులను మళ్లేల త్రోలవలసినదని కూడా ఆర్డర్లు పంపినారట.

గ్రామంలోని కొందరు రైతుల ప్రోత్సాహముతో జమీందారుగారి పనినుండి చాలించుకొనిన పాలేర్లు గ్రామంలోని హరిజనులు షుమారు 70 మంది రొమ్ముగావచ్చి మామిడితోటలోని కాయ [illegible] తీసుకొనిపోయిరనియు కేసుకట్టిచేసి కొట్టి [illegible] చిట్టేల గ్రామంలో జమీందారుగారి [illegible] ముజారాసుకొనిన ఆతను [illegible] పోలీసులకు రిపోర్టుచేసియుండెను. యిందుమీద [illegible] పోలీసువారు దర్యాప్తు చేయుచున్నారు.

చిట్టేల గ్రామంలో జమీందారుగారి పనినుండి చాలించుకొనిన ఒకపాలేరుతాలూకు చెరటిభూమి జమీందారుగారి స్వంతకమతంభూమి అనియు

జమీన్‌రైతు హక్కులు.

ఆచంట గోపాలరావు.

కాంగ్రెసు మంత్రి వర్గమువారు ప్రమరించు ప్రణాళికయందు మొదటి ప్రశ్న "భూమి రైతుదా- జమీందారుదా" యనునది నిర్ధారణ చేయుటలో భూమి రైతుకే యని స్థిరపడినది. మార్పులేనియెడల యస్టేటు ల్యాండు ఆక్టు నందు ఈమార్పు గావించిన కాంగ్రెసువారు రైతుకు చేయు మేలులో సంగోరు భాగము నెరవేరినట్లు యుండవలెను. జమీందారుని నిరంకుశాధికారము నకు ముఖ్య హేతువు భూమి తనదనియే గదా! దీనికి తోడు పెర్మినెంటు సెటిల్‌మెంటు ఇంకా రైతులు యున్నట్లు ఆక్టు యుంచబడి గాలికేవుంను వారుకేవుము నహాయమైనట్లు జమీందారుని యధికారము చేయిరేట్లు ఎక్కువచేసినవి. వీటికి తోడయినది యస్టేటుల్యాండు ఆక్టు ముప్పై యున్న యము కలిసి జమీందారులు అవరోధాలు యున్న రైతులపై నిరంకుశ రాజ్యాధికారములేయ వచ్చునని శాసించుచున్నవి. ఇన్ని నదుపాయములు ఇంక యధికారమున్నను రైతు యేస్థితియందున్నవాడో యని జమీందారింపు కైనను యాలోచించి యుండ దలేదు జమీందారునకును రైతునకును యుండు ద్వేషభావములకు మూలకారకులు జమీందారీ యుద్యోగస్థులే. జమీందారుని యుద్యోగము స్థిరమయినది కాకపోవుటచే అతని దియను సంపాదించుటకై జమీందారునకును, రైతునకును లేనిపోని వివాదములు కలుగజేయుటయే జమీందారుల యుద్యోగుల వృత్తియై యున్నది. ఇవియే జమీందారుకు, రైతుకు మరింతదూరము చేయుచున్నవి.

1908 సం॥ యెస్టేటుల్యాండు ఆక్టునందు అప్పటికి జిరాయితీ భూములపై యుండు చెట్లన్నియు జమీందారుని వనియు, తరువాత నాటిపైపుట్టిన చెట్లు రైతువనియు, నిర్ణయించేయబడ్డది. ఏజమీనులో నైనను యీచెట్లకు సరియైన జాబితాలు వ్రాసియున్నట్లు తోచదు! ఇప్పటికిని జిరాయితీభూములపై చెట్లన్నియు జమీందారు తనవేయను చున్నాడు. వానిని ధిక్కరించు రైతులేడు. ల్యాండు ఆక్టువచ్చిన 30 సం॥లోను జిరాతీభూమిపై చెట్లేపుట్టియుండలేదా? ఎండనక వాననక పిల్లాది

మాతరపు వారివలో యిల్లు వేసుకొనెదరని యస్టేటుఉద్యోగులు షుమారు 20 మంది రౌడీలను తీసుకొనివెళ్ళి అర్ధరాత్రిలో ఆస్తంభం వేయుచుండగా వాస్తలంలో యిల్లు వేయకూడదని ఆ స్తలం జమాని అడ్డురాగా అతనిని రౌడీలందరు కట్టివేసి స్తంభంవేసి వెళ్లిరివారువెళ్ళినతర్వాత అస్తంభం పీకివేయబడెను యీ సంగతి తెలిసి మళ్లీ ఆ రౌడీలందరిని ప్రుకుకొని యస్టేటు ఉద్యోగి పాటిబండ్ల శేషయ్యబయలు దేరగా యీ సంగతి అంతయుచూచిన శ్రీ విస్సన్నపేట సివిన్యూ యిన్స్పెక్టరుగారు యీ విధంగా చేయతగదని యస్టేటు ఉద్యోగులను మందలించుటచే నాటికి ఆపని ఆగిపోయెను.

చిట్టేల గ్రామంలో రైతుల తాలూకు బండ్లనుగాని, పశువులనుగాని తను స్వంతకమతం భూములలో గుండావున్న పల్లెను రహదారిలలో నుండి రానివ్వకుండా చేయవలసినదని గ్రామంలోని వారి ఉద్యోగులకు సహాయంగా గంపలగూడెం గ్రామంనుండి మనుష్యసాహాయము యింక కొక సాహాయమను సంపించియున్నారు. ఇంకా యిరువురు సాహాయులను కూడా త్వరలోనే పంపెదరట.

—ఒక విలేఖరి.

మొదలు యేటికేడాది భూమిపై తెన్నపడిన రైతు తనపాలనుపై పుట్టిన చెట్టుకాయైనను తినుటకు నోచికొనినుండలేదా? దున్నినప్పుడును మార్పినప్పుడును యెడ్లనుమారికలుకట్టి పని చేయించు గున్నట్లు రైతులనుమారికలుకట్టి భూములను పండించి పంటనంతను జమీందారుని పాలుచేసుకొనును న్నాడు. ఆకలిబాధ్యతించు జమీందారీ రైతై పుట్టుట అతడు పూర్వజన్మమున చేసిన పాపమని తోచుచున్నది.

భూమి రైతుదైనప్పుడు అభూమిపై యుండు చెట్లు రైతువై వుండుట న్యాయము. ఆవునుకొన్న వారికి పాలుయుండేకాని దూడయుండు హక్కు లేదా? పాలు, దూడ వానిదైనప్పుడు భూమి చెట్లు రైతువేల గానేరదు! ఈనాం భూములపై చెట్లు గవర్నమెంటువారు తనవనుకున్నారా? ఈనాంభూములు సర్కారువారి వలెనట్లు జిరాయితీభూములు జమీందారునివై యున్నవి. అట్లు యున జిరాయితీభూమిపై యుండుచెట్లు జిరాయితీ రైతువై యుండుట సబబు కాదా? చట్టములు మనుష్య నిర్మాణములు. కాలకాల పాత్రల ననుసరించి వట్టి నిర్మాణములు, మార్పులు గావించుట రాజుకును రైతునకును శ్రేయస్కరము.

జమీందారీలలో యీనాం చెరువులు, జిరాయితీ చెరువులు అని రెండు విధములు. సాధారణంగా జిరాయితీ చెరువులు జిరాయితీ భూములకు నీరు సప్లయిచేయుటకు పుట్టబడ్డవి. జిరాయితీ భూమి రైతుది. జిరాయితీ చెరువునీరు ఆ చెరువుక్రింద నుండు భూములకు పారుటకొరకు నిర్ణయింపబడినదిగాన ఆనీరు రైతుదే. ఆచెరువు నీటినుండి వచ్చు జలచరములు రైతుకే అయియున్నప్పుడు ఆ చెరువులో నిలచియుండు చేపలు ఆవునుగప్పి జమీందారునివి యెట్లగును? చెరువు కట్టు కాటేంత మాత్రమున యందుండునవన్నియు జమీందారునివా? ఇది బహుఅన్యాయము. ఇది ఎక్కడి సబబు! ఎక్కడి న్యాయము.

చెరువునీరు, చెరువులోనుండు జలచరములు, గడ్డిగయిరాలు రైతుకు హక్కులు యుండవలెను.

గాన రాబోవు యస్టేటుల్యాండు ఆక్టు మార్పులందు యీ మార్పులు గావింతురని నమ్ముచున్నాము.

ప్రకటన.

నెల్లూరుతాలూకా మైపాడుగ్రామ కాపురస్తుడు బట్టేపాటి చంద్రశేఖరరెడ్డి అనునతను నాకొమార్తె అతనికి కొద్దికాలముక్రిందట నైన వతీవడి. సదరు చంద్రశేఖరరెడ్డి మైపాడు గ్రామములోని మాకుటుంబములో ప్రస్తుతమందు యేలాటి హక్కులున్నూ లేవు. అతనివదలి సరిగా లేనందున ఇంటిలోనుండి వెళ్లగొట్టియున్నాము. ఇతనిని కొంతమంది దుర్బోధనలచేత మాకుటుంబమును వ్యవహారమక్కులు పాల్గొని నష్టము కలుగజేయవలెనని యోచనలు చేయుచున్నట్లుల తెలియుచున్నది. ఆ చంద్రశేఖరరెడ్డితో ఎవరుగాని యేలాటి లావాదేవీలు జరుపరాదు. అట్లు యెవరైన చేసినయెడల అట్టివారికే నష్టము తాకట్టుపెట్టినగాని చెల్లుబడి కాకవని యిందు మూలకముగా తెలియపరచడమైనది.

బట్టేపాటి చినబలరామిరెడ్డి భార్య శేషమ్మ

ఆంధ్ర రైతాంగ విద్యాలయము

ఆంధ్ర రైతాంగ విద్యాలయము మే 1వ తేదిం టి, డాక్టర్. రాయకృష్ణారెడ్డిగారిచే ప్రారంభింప బడెను. ప్రారంభమునుండి 8వ తేదివరకు ఉద యమునందు ప్రధానఅధ్యాపకులైన ఆచార్యరంగా గారు రైతాంగ పాఠశాలలో విషయీభావంలోని పంకీ కములోని పత్రపాఠ్యప్రణాళిక విశేషాలనూర్చి, కాం గ్రెస్ చరిత్రను ప్రాతీపదికగా వ్యాఖ్యానం గాను, రైతుల యెడ కాంగ్రెస్ వైఖరి (రైతుల కష్టసుఖాలలో కాంగ్రెస్ ఎంతవరకు పాల్గొంటుందేని, రైతు ఉద్యమముయొక్క కాంగ్రెస్ వారు ఎంతవరకు సుముఖులుగాను ఉంటుందేవారు ఉంటున్నారు నాటి ఉద్యమములయెడల కాంగ్రెస్ వైఖరినిగూర్చి విల్లుపూతీల పద్మాలయందు కాంగ్రెస్ వారెంత వరకు పాల్గొననిచి కరువు కలకాలమందులిస్కాన్న సమయాలందు రైతాంగాన్ని కాంగ్రెస్ వారెంత వరకు ఆదరించింది, జమీందారీ పెత్తనము ఎలా ప్రారంభమయింది, ఏవిధంగా పరిణామాలు పొం దింది మొదలగు ముఖ్యాంశములపై ఉపన్యాసము లిచ్చి అఖిలభారత రైతుమహాసభ కై 8వ తేది సాయంత్రం కలకత్తాకు బయలుదేరిరి.

విద్యాలయ ప్రారంభమునుండియు 12వ తేది వరకు ప్రతిదినం సాయంకాల సమయాలందు ప్రొ ఫెసర్ ప్రతాపగిరి రామమూర్తిగారు బ్రిటిషురా జ్యాంగ శాస్త్రాన్నిగూర్చి, చక్రవర్తికి రాజ్యాధి కారానికిగల సంబంధము, ప్రభులసభ ప్రజాసభ లకుగల అధికార అనధికారములపైన, కాబినెట్ పైన మారిన ఇండియా రాజ్యాంగమును గూర్చి వస్తువాదము (మెటీరియలిజం లేక మార్క్సిజమ్) ఐడియలిజం (హెగలిజమ్) పైన మానవ అవసరా లపైన ఉపన్యాసములిచ్చిరి.

10, 11, 12 తేదీలందు శ్రీ వల్లభరావుగారు ప్రజా సాహిత్యము మీదను, శ్రీ తిమ్మారెడ్డిగారు స్థానికవిషయాలపైన శ్రీ విశ్వామిత్రగారు భారత దేశపూర్వ ఔన్నత్యాలపైన కాలచలనమయిన ఉప న్యసించిరి.

ఆంధ్ర రైతాంగ విద్యాలయ గోష్టినందు.

(1) కార్మిక కర్షకరాజ్యమును స్థాపించుటకు కాంగ్రెస్‌సంస్థకు తోడుగా కార్మిక కర్షకసంఘా లుండాలి. (2) జమీందారీ పద్ధతి నశించందే లోకకల్యాణం కలుగదు. (3) ఇప్పటిప్రజాసా మ్యమునకన్న కార్మికకర్షకరాజ్యతత్వమే శ్రేయో దాయకము అనే చర్చనీయాంశములపై శ్రీ వల్లభ రావుగారి అధ్యక్షతన వాదోపవాదములు జరిగి తీర్మానములు నెగ్గెను.

అనంతపూర్, కర్నూలు, కడప, గుంటూరు, కృష్ణా, గోదావరి, వైజాగ్, చిత్తూరు, కోయంబ త్తూరు జిల్లాలనుండి 160 మంది విద్యార్థులు వచ్చి యున్నారు.

16వ తేదీలోపల కార్మిక కర్షక నాయకు లైన డాంగే, రణదివే, భరద్వాజ్ గారలు విద్యాలయానికి రానున్నారు.

గుంటూరు క్రెడిట్ బ్యాంకి.

9వ తేదీ భూమి భాంకి డైరెక్టర్ మీటింగు జరిగెను. పి. వెంకటసుబ్బారెడ్డిగారి మరణమువల్ల ఖాళీపడిన బ్యాంకి అధ్యక్షత పదవికి మెంబర్లు వెంకట్రామారెడ్డిగారు ఏకగ్రీవముగా ఎన్నుకొ బడిరి.

—ఒక విలేఖరి.

సోషలిష్టులపై కాంగ్రెసు మితవాద నాయకులదాడి

నెలరోజులుగా అవలంభిస్తున్నట్లు తెలు లా గినట్లు పత్రికలలో కనబడింది కామ్రేడ్స్ అల్లూరి సత్యం, గారపాటి సత్యనారాయణ, కా మూరి బలరామయ్య, కొట్టిపల్లి వెంకటరత్నం మొ దలగు సోషలిష్టులను కాంగ్రెసు కమిటీలనుండి తొలగించడం. పట్టాభిగారు ఈ చర్యను చిద్దు గా కొనుక్కు ఆంధ్రరాష్ట్రములో సోషలిష్టు వి ద్రోహము చెందకపోడను. కాంగ్రెసును విచ్ఛిన్నం కావించడానికి కాంగ్రెసును బలహీనపరచడానికి పట్టాభిగారి చర్యలే కారణమౌతాయి. కాం గ్రెసు క్షేమం కోరేవారెల్లా జాతీయ సంఘటనా ద్వారా స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు నడి పిల్లదలచుకొనేవారంతా తీవ్రఆందోళన సాగిం చాలని హెచ్చరిస్తున్నాము—

1. ప్రతిప్రజాసంస్థ తన అసమ్మతి తీర్మాన ములు ఆ॥ భా॥ కాంగ్రెసు సంఘానికి, రాష్ట్రసం ఘానికి, పత్రికలకు పంపాలి.

2. ప్రతిగ్రామంలో అసమ్మతిసభలు జరపాలి.

3 ఆ॥ భా॥ కాంగ్రెసు కమిటీలో చర్యను తీసుకోవిరావాలి.

4. సాధ్యమయినన్ని కాంగ్రెసుసంఘములలో ఖండనతీర్మానాలు ప్యాసుచేయించాలి.

ఒకనెల రోజులలో 1000 అసమ్మతితీర్మానాలు దేశీయ రాష్ట్రకాంగ్రెసు ఆఫీసులకు చేరాలి.

పి. సుందరయ్య,
ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు
సోషలిష్టుపార్టీ కార్యదర్శి

ఋణసహాయ చట్టం.

ప్రభుత్వంవారు బ్యాంకులు నెలకొల్పుటత్యవసరము.

పై చట్టము ప్యాసైనప్పటికి రైతులు యిట్టి చట్టఫలితమును పొందలేకుంటూ యున్నారు. కారణమేమనగా గతంలో తెచ్చిన ఋణములు హెచ్చువడ్డీలతో పత్రములు వ్రాసినందునయున్న చట్టప్రకారము లెఖలుమాని పత్రములు వ్రాయు సందర్భములో తిరుగ ఋణము రైతులకు సాహు కారు యివ్వనందునయున్నా, వారి యిష్టప్రకా రమే పత్రములువ్రాసి కుంటు లిటిష్టించుచున్నది రైతు తీవ్రస్థితిలో యున్నందున తిరుగ సాహు కారువద్దకువెళ్ళి ఋణము తెస్తేనేతప్ప వ్యవసాయ పదుపులున్నా, జీవనోపాధిన్ని జరుగనందున వారలు యిష్టప్రకారము వ్రాయవలసివస్తే యిట్టి సందర్భములో రైతులు కాంగ్రెసువారు చేసిన శాసనములను పూర్తిగా పొందలేకుంటూ యున్నారు. గనుక త్వరలో కాంగ్రెసువారు బ్యాంకులను స్థాపనచేసి రైతుల దుస్థితిని బాప వలెనని ప్రార్థించుచున్నాను.

ఇట్లు విన్నవించు రైతు
మంతెన తమిట్లా గూను.

వివాహసభాపోలలో నివాహములలో గ్రామ- సంపదవిషయమును రక్షణ సాధనములు పెట్ట వలెన నిన్నటికిని, మాఘమాసి కరాచీలో ప్రవర్తనము జరిగెను.

ఖండ్యాం.

బొబ్బిలిఎస్టేటు ఉద్యోగులు, పాలకొండ పోలీసులు చేయు అల్లరులు.

పై గ్రామమునకు తే 9-5-38 దీని కరిక కాలా కాపేదారు కోటగిరి అప్పారావు దివాన్జ యిన్‌స్పెక్టరు యిరుగంటి సూర్యారావు, దివాన్జ నాయులతోడను పాలకొండ పోలీసు సబ్ ఇన్ స్పెక్టరు, ఒక కానిస్టేబులుతోడను ప్రవేశించి గ్రామరైతులగు దేవుల్లి బొజ్జమ్మ, కోరిగాన రామన్న వగైరా రైతుల యిండ్లను జప్తుచేయుటకు ఏర్పాటుచేసుకొని గ్రామములో అలజడిచేయు ప్రయత్నించుచున్నారు.

పోలీసువారు తుపాకులతో గ్రామము ప్రవే శించుట. గ్రామములోని అమాయకపు రైతులకు చాలా భయముగానున్నది. పై యిద్దరు రైతులు సంస్థానమునకు సుమారు 650 రూప్యములు చెల్లిం చరు. అటుకంటె రైతుల ఆడవాండ్రు పొలము లలో పనిచేయుటకు యిండ్లు తలుపులు వేసుకొని పోగా సంస్థానం ఉద్యోగస్థులు తుపాకులతో నున్న పోలీసువర్మచారులతో వారియిండ్లలో ఎక్క రూతీనప్పుడు కుర్రదొంగిరే తాళములు విరుగకొట్టిం చుటకు ప్రయత్నించగా గ్రామస్థులు ఉద్యో గస్థులను మందలించి శిస్తుకు జామీనులు వ్రాసి యిచ్చిరి. ఈ గ్రామం తాలూకాశిస్తు 2/3 వంతు రైతులు సంస్థానమునకు కట్టియున్నారు. ఋణ నివారణ చట్టములో శిస్తుమిగతా సెప్టెంబరునెలా ఖరులోగా యిచ్చుటకు వరకు అప్పటికి రైతులను యిట్లు ఉద్యోగస్థులు నిర్బంధించుట కష్టముగానున్నది జమీందారీ ఉద్యోగస్థులే కాకుండా గవర్నమెంటు పోలీసు ఉద్యోగస్థులు యిట్లు రైతులను భయపెట్టుట చాలా అక్రమము. ఈ గ్రామమునకు నిన్న నేకాకుండా యీ దినము గూడా పోలీసుసబుయిన్స్పెక్టరు పిస్తోలుతో గ్రా మములో ప్రవేశించి సంస్థానమునకు శిస్తులు కట్టివేయవలసినదని కాన్వాసుచేయు చున్నాడు. బొబ్బిలి సంస్థానములో జరిగిన దురంతములు, చీరాల కాల్పులు వినిన రైతులు పోలీసువారు ఆయుధములతో ఇట్లు గ్రామములో ప్రవేశించు ట గ్రామరైతులకు ఆడవాండ్రకు చాలా భయ ముగా నున్నది. ప్రశాంతమైన గ్రామజీవనమునకు యిట్లు పోలీసువారు తుపాకులతో నిశ్శబ్దము గా గ్రామములో ప్రవేశించుట గ్రామనివాసులకు చాలా అడ్డంకులు కలుగుచున్నవి. కాంగ్రెసు వారు పోలీసుపోర్టుఫోలియో కలిగియుండగా యిట్లు పోలీసులు ప్రవర్తించుట కాంగ్రెసు ప్రభు త్వమునకు అ శ్రేయ కలుగుచున్నది గనుక కాంగ్రెసు వారు పోలీసులు గ్రామము లలో ప్రవేశించునపుడు తగినజాగ్రత్తలతో నుండునట్లు ఏర్పాటుచేయుందురని ప్రార్థన చేయు చున్నాను.

గొల్ల సత్యమూర్తి,
రైతు నేరసరు.

రామచంద్రపురం తాలూకా యువజన మహాసభ.

రామచంద్రపురం తాలూకా యువజనమహా సభ కోరుమిల్లి గ్రామమున 1938 జూన్ నెలలో జరుపుటకు నిర్ణయించుటకు ఉద్యమాభిమానులు శ్రేయోభిలాషులు విరివిగా విరాళములు ప్రోగు జేసి "వింతం సత్యనారాయణదాసు కోరుమిల్లి, ద్రాక్షారామ పోష్టు" వినువారికి పంపించ ప్రార్థించుచున్నాము. వివరములు కరపత్రముల ద్వారా ప్రకటింపబడును.

— ఆహ్వానసంఘము.

మహాత్ముని ప్రసాదము

"పునస్సత్తు ఖర్జూరపు కాయలు"
"అమృతశిలా"

నపుంసకత్వమును తొలగించి యింద్రియమును పుట్టించి, వీర్యస్తంభనము కలిగించి అనేక రోగ ములకు వరాహులకు శక్తినిచ్చి ఘుటకోలది స్త్రీలతో రమించ శక్తినిచ్చును. 22 కాయలు అమృతశిలాసహా రు 6-0-0 పోస్టుఖర్చు వేరు.

రాజవైద్య H. M కమాలుద్దీన్
కావేటినగరంపోష్టు, చిత్తూరుజిల్లా.

మదన కామేశ్వర లేహ్యం

ఇది మిక్కిలి వీర్య వృద్ధిని, బలమును కలిగించుటలో యుత్తమ మయినది. మేహము, నిద్రాలేమి, నిస్సత్తువ, శుక్లనష్టము, మొద లగు వాటిని ఖండించి, ధాతు వృద్ధిని కలిగించుటలో శక్తివంతమయినది. 2 దబ్బీలు చాలును.



20 తులములు దబ్బీ రు 1-4-0.
వి. పి. 0-7-0 క్యాటలాగు యుచితం.
పి. ఓ. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిడేరి, నెల్లూరు జిల్లా.



శ్రీమహారాజ పండిత చక్రవర్తి శ్యామ మల్లయ్యగారు,

నెల్లూరు మున్సిపల్ ధర్మాయుర్వేద వైద్యాలయప్రధాన వైద్యులు ఇట్లు వ్రాసిరి:—

వైద్యం పెంచల నారసింహుని
పేటెంటు చర్మరంజన్ (రిజిష్టర్డు)



చర్మరోగముల కిదిమొదలగు మొండి వ్యాధులకు మిక్కిలి సామర్థ్యము కలిగినది. ఇక్కడ పూర్తిగా గుణమిచ్చినట్లు నేను వ్రాయగలను.

చర్మరంజన్ డిపో (రిజిష్టర్డు)
ట్రంకురోడ్, నెల్లూరు

మునగాల ఎస్టేటు చిత్రాలు

(౮)

జమీందారు మనుష్యులు కొట్టిన దెబ్బలచే ఇంకా నోటినుండి నెత్తురు పడుతోంది.

సంపూరి ప్రసాదరావు.

మునగాలఎస్టేటు మచ్చుతునుకూర్చి క్రిందటి వర్యాయం ప్రస్తావించినప్పటినుండి ఇప్పటికి మూడు సంవత్సరాలు గడిచిపోయాయి. శ్రీరామచంద్రమూర్తి దివ్యచరిత్రము చెప్పుకొన్నవిధముల తెల్లవారగానే లేచి యుండుటకై! ఇటులనే ఈరామరాజ్యమును!

ఎస్టేటు దువ్వరిపాలనకు ప్రభుత్వంలో ఎదురు తిరిగిన ఎస్టేటుగాని కొందరుకర్షకులు, ఎటు పిమ్మట కరవిరాలమాడిరి. కాబట్టి జమీందారు రాక్షసవిశ్వరూపము పీరిపైపడ్డది. కర్షకులయింటికి ఎరువుపోనూడదు. మాట్లాడకూడదు. పీర్లుగాని కూలులుగాని ఇవ్వనాడదు అమ్మకూడదు, భోజనం పెట్టకూడదు వారిపనులెవ్వరు చేయరాదు ఇట్టివిధంగా మాదిరలపైకూడా పంపు బహిష్కరణ జాంతీబాయలరంగ బహిష్కరణకన్నకూడా తీవ్రంగానే పాటుతోంది. ఈవిధంగా బహిష్కరిస్తామని తేనియడల జుల్మానా చెల్లించుకొంటామని ఎస్టేటులోపలవున్న ప్రతిమనిషిచేత కరారునామాలు వ్రాయించుకున్నారట. బహిష్కరింపబడ్డ కొండపల్లి రామచంద్రరావుగారికి కరివిరాల గ్రామకర్ణంగారికి ఒకరోజున పాయింత్రం భోజనంకొరకు భోజనందొరకక ఒక ఆచార్యులగారింటికి వెళ్ళి భోజనంపెట్టుమని ప్రతిమాలగా; హిందూమతి పాంప్రదాయమువహరించి భోజనార్థియై వచ్చినవారికి భోజనమిడిపారట. ఇది కరారునామా అతిక్రమించుటయట! వెంటనే ఎస్టేటు మేనేజరుగారు సదరు ఆచార్యులవారిని పిలిపించి రు 25-0-0 లు జుల్మానా చెల్లించుకున్నారట. ప్రభుతిప్పిదముగావ తుమించమని కోరగా రామచంద్రరావుగారితో ఏవిధచయ్యి తోక్యము కల్పుకీసుకొనకుండానుండుటకై ప్రతి ఘనకార్యమునకు ఒకరిపేర రూ 100 లు ప్రాపోటు వ్రాయించుకొన్నారట ఇంక కొంతమంది ఇదే ప్రతిఫలాపేక్షయైన ఇట్టినోట్లనే ఒక ఎస్టేటు ఉద్యోగిపేరను, ఇంకొక గ్రామ మున్సిప్ పేరను వ్రాయించుకున్నారట! ఒకరాకలి రామచంద్రరావుగారి గుడ్డలను రహస్యంగా ఉతుకుచున్నాడను నేరమునుమోపి రెవరించి రు 10-0-0 లను వసూలుచేసినారట! వేడాచాకలి రామచంద్రరావుగారి బట్టలను బహిరంగముగానే ఉతుకుచున్నాడు. పనినుండి రామచంద్రరావుగారింటికి వెళ్ళారను నేరంమోపి మరొకరిచే ఇంకొకపర్యాయము చెల్లించగటుల కరారునామా వ్రాయించుకున్నారట రవినాయుడుమాస్టరు! అతడుచాకలి తిర్డి రామచంద్రరావుగారి గుమస్తాగారి ఎగ్గడట అతడు యాకుదగు వ్యవహార!

వర్గకలహాల్ని కల్గించి వాని పోషణలపై వినోదమొందుటాన వ్రతానుష్ఠించుటల్లేదు కేమిటంటే వర్గకలహం ఎప్పుడూ ఉన్నజోనే భూస్వామ్యపద్ధతి చచ్చినంతవరకు, జమీందారీ పద్ధతి దౌష్ట్యములంతరించనంతవరకు ఈకలహాలు ఉండేటివి జమీందార్లయొక్క అక్రమాలు దాగ జాలవల్లనే ఈవర్గకలహాలు రేగుతుండవి స్పష్టం తదుపర్యాలోచనలు ముక్తరంగి అరికట్టపూనుకొని కొద్దిమంది ప్రజలపై సంఘబహిష్కారాయుధమును ప్రయోగించుట వర్గకలహాలను పెంపొందించుటకాదా! గాంధివహత్యానంతరం "కైరులట్రస్టీలు" నిర్వహించబడ్డ జమీందార్లు నిజంగా ట్రస్టీలాగా! మునగాలఎస్టేటు దీనికి జవాబుచెప్పగలదు.

కట్టినకూర్చి క్రిందిదవరకొద్దిగా మచ్చుకిచ్చాను. దాన్నికూర్చి ఎంతైనా చెప్పకర్చును కరివిరాలలో రాజాగారి జులీలతోటనుంచి గోలా వల్లంపదాకగ్గు జరులు చొనుకొని పోయి కోటలో కప్పగించాలి. మానెడబ్బాలు, బిందెలు, చెంబులు వగైరా మోపుపోవాలి ఎప్పుడైనా దయదలిస్తే 4 గోజుల కొకపారి మూర్ఛపోయిన మాకలు సోలెడుయిస్తారు వాటి ఖరీదు 0-0-8 ఉంటుంది (ఎవరైనా కొంటేనే) ఎక్కువ ఏమైనాఅడుగుతే. మీకు ఎక్కువిస్తే, మీరేచేసేదేమిటి? మేము జులీకికొనుక్కున్నట్లు అవుతుందిగాని మీకెట్టిదేమిటి? అంటారట. వీరందరిచేత కేపాల, కందిరాల, పడిగూడెంకర్ణాలతో ఏవిధమైన సంబధంలేనట్లుగా తేనియడల జుల్మానా చెల్లించినట్లుగా ఖరారునామాలు వ్రాయించుకున్నారట! సర్కారుఈనాం గల కుమ్మర్లు ఎస్టేటు కేవాలయాలలో డోలు వాయించాలి. కాని ఆ పనిరోజులలోనైనా ఎస్టేటువారు భోజనాలుపెట్టరు. రోజూకిరిపురంనుండి కడిగూడెంకోటకు పాలుమోసుకు పోవాలి. ఒకరోజున ఉదయం డోలువాయించి, మావగారు చనిపోయినారన్న వార్తవిని మధ్యాహ్నం పొరుగూరువెళ్ళి, దహనక్రియలు జరిగినపిమ్మట ఆనాడే తిరిగివచ్చినాడట ఒక కుమ్మరి. కాని పొద్దుగూకినవదట. దీనికే కినిసి అంబాడుభాజా గుమాస్తా కర్రితో ఆ కుమ్మరిబేతిపై మూడు దెబ్బలు కొట్టినాడట మణికట్టుకు పైభాగమూ బలమైన దెబ్బలు ఉన్నవి. అప్పటినుండి డోలువాయించుట ఆ కుమ్మరినూనినాడు దీనికి అతనిసోదరుని చీలపీసి, వాని చేవా యించుకొనుమా, ఉమ్మడి భూమిలోని మొదటి కుమ్మరి పాలు ధాన్యంకూడా సేద్యంచేసే రైతుచే కాడవ కుమ్మరికి కొల్పించి తగాదాపెట్టినారు కట్టిచేయకపోతే మందు కొడ్తామని గూడా బెదరిస్తున్నారట. మునగాల కుమ్మర్లు యస్టేటు వారికి కావలసిన పెంకులు, కుండలు మొదలగునవి ఉచితంగా ఇవ్వాలి. పర్తిరోజూ ఒక కుమ్మరి మునగాలనుంచి వడిగూడెం 5 మైళ్ళు వీళ్ళు కావడిలో మోసుకొనిపోయి కోటలో ఇచ్చిరావాలి. ఎప్పుడైనా బర్తిమాలితే కాస్త వర్దిభిన్నం పెట్టుతారు. దివాణంవారి పెండ్లింద్వల హైదరాబాదు మొదలగు దూరప్రదేశాలకు తీసుకొనివెళ్ళి 12 నెలలూ పని చేయించుకొనేవారు. రామంటే జవాన్లు బలవంతంగా తోడ్కొనిపోయేవారు మునగాల వారిజనులు రోజూ 8 మంది కోటలో పెట్టిబేయుటకు వెళ్లాలి ఇద్దరు భార్యాపిల్లలతో వెళ్ళాలి. 8 గురు స్త్రీలు గుట్టాలకు మేతకోవాలి. వేడతియాలి ముద్దపెట్టిన తోడిపెట్టలను తెచ్చిపెట్టాలి 80 సంటలుక్రింద 8 మంది కైరులకు బాకీవున్న రు 80-0-0 లను తీర్చి జమీందారుగారే పట్టి భీయించుకొనుటకు నిరాకరించుటకు ఇప్పటికి 600-0-0 లు అయినదిసాన తీర్చవచ్చిన రు. మిగుతదిన 81-0-0 లు కూడుకొన్న వెట్టిలో పడిపోతే "అంకే లెదరించి వాని 6 ఎకరాల కాడరధూమిని రిజిస్టరుచేయించుకున్నారు. వీరే చర్మము వాడబోతగొట్టుకై కంగారుపడ్డ తెచ్చుకొనుటకు ఏడాదికి రు 12-0-0 లు కట్టవలెను. ప్రతిగ్రామంలోనుండి చాకర్లు 6 రోజులకొకసారి చొప్పున వెళ్ళి రాజాగారికి వెట్టిచేయాలి గోడలకు రాళ్ళు మోయుట పాకమాసుల భూడికుంతీయుట, మాగాణిబాళ్ళు నువ్వులు గోడలు వూతపూయుట చిన్నచిన్న చెట్లుకొట్టుట, బాదివూడ్చుట చేయాలి. ప్రతిరాత్రులలో వారి వీళ్ళకు శాస్త్ర చేయుట కోయాలి పిల్లలు తల్లులు పిల్లలకు పాలిచ్చివస్తామంటే నిరాకరించి "గోడలకు పాలుపించుకోండి" అంటారట గాని చంటిపిల్లలకైనా పాలుఇవ్వటకు వెళ్ళనీయరట! ఇంతకన్న రాక్షసత్వం వేరుకలదా! ప్రాణంమీదకు హుర్యాలేవాటు స్త్రీలనుకూడా బోగ్గుగాప్రభువులకే ఇంతకన్న ఎక్కువగా హింసింపబడ్డారా!

ఒకరు ఒక చాకలివానియింటికి వెళ్ళినట్లు నెపంకల్పించి, ఆ వీరముచాకడు బహ్యకొకపోగా గోటలోనికి పిల్పించి మిక్కిలి బాధించారట అర్ధరాత్రివేళ కొందరు జమీందారీ జవానులు ఉద్యోగస్థులువచ్చి ప్రాణాలుపోతాయి అన్నట్లుగా కొట్టారట! మధ్యమధ్య నోట్లో నీళ్లుపోసేవారట! ప్రాణాలుపోతాయని భయముతో బంధువులు కొన్నిరూపాయిలు చెల్లించుకొని బయటపడ్డారట! మరుసటిసంవత్సరం తూము 1 కి 2-18-0 లు ధరకట్టి డబ్బుసీకుకొని వదల్లబాకీ తీరనదని చెప్పినారు 8 సంటలకడవిన పిమ్మట రు 300-0-0 బాకీ రు 900 లు అయిందని చెప్పి బలవంతంచేసి 60 ఎకరాల భూమిని వ్రాయించుకొన్నారు. తదుపరి ఈమాదిరులంతా 1930 లో కైరు సంఘంలో చేరుచున్నారని కినిసి, గోటలోనికి పిల్పించి పొద్దాలుచెట్టి 3 గోజులు తిండిగింపులు శేషుండా మాడ్చారు 2 పెండ్లములండి తిరిగి వెట్టిచేయించుకుంటున్నారు. స్త్రీల గుట్టాలకు గడ్డికోసి పెట్టాలి మగవారు ఆగడ్డిని చాములు చేయాలి. నడిగూడెం వెళ్లిరోజూ ఇద్దరు స్త్రీలు గడ్డియిచ్చి

దీనికొరవ 11 వ పేజి 4 కాలంలో చూడుడు.



రాయలసీమ మహాసభలు.

చిత్తూరు జిల్లాలో జరుగును

బ్రహ్మాండమైన ప్రయత్నాలు.

సభా దృశ్యాలు ఫిలిము తీయబడుతవి.

ఈనెల 25-30 తేదీలమధ్య, మదనపల్లిగ్రామ ప్రాంగణములోను రాయలసీమ రాజకీయ మహాసభలు నిర్ణీత తేదీలలో జరుగుతాయి.

రైతు మహాసభ.

24 వ తేది ప్రాంగణములో జరుగును. బ్రహ్మాండమైన కళావుల ప్రదర్శనముకూడా జరుగుతుంది.

అధ్యక్షులు:- ఆచార్య రంగాగారు (అఖిలభారత రైతు సంఘాధ్యక్షులు)

ప్రారంభకులు:- నెల్లూరు వెంకట్రామానాయుడుగారు (జమీన్ రైతు సంపాదకులు)

పతాక ప్రతిష్ఠాపకులు:- భారతీ రంగాగారు (అఖిలభారత రైతుసంఘ సభ్యులు)

రాజకీయ మహాసభ.

(27,28 మదనపల్లిలో జరుగుతుంది)

అధ్యక్షులు:- కందుల ఓబులరెడ్డిగారు (ఆంధ్రరాష్ట్ర రైతురక్షణ సంఘాధ్యక్షులు)

ప్రారంభకులు:- భారతీ రంగాగారు.

ఆహ్వానసంఘాధ్యక్షులు:- పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు (రైతురక్షణ సంఘ కార్యదర్శి)

యువజన మహాసభ

27, 28 మదనపల్లెలో జరుగుతుంది

అధ్యక్షులు:- నీలం సంజీవిరెడ్డిగారు (రాష్ట్ర కాంగ్రెసు సహాయ కార్యదర్శి.)

ప్రారంభకులు:- ఆచార్య రంగాగారు

ఆహ్వాన సంఘాధ్యక్షులు:- కే.వి. రామకృష్ణారెడ్డి ఎం. ఏ. బి. యల్., గారు

రైతు సభాదృశ్యాలను ఫిలిము తీయించబడును. పెక్కురు నాయకులు సభలలో పాల్గొందురు.

అన్నివిధముల వెనుకబడియున్న రాయలసీమలో పలు ముఖ్యుల ఐకమత్యమును కల్గించుటకీ సభ ఎంతైనా తోడ్పడగలదు. రాయలసీమ చరిత్రలో యీసభ సమావేశదినములు ప్రాముఖ్యతను, ప్రతిభను గడించుకోగలవు. అన్ని సభలకు తాలూకాకు 5 చొప్పున ప్రతినిధులు రావచ్చును. ప్రతినిధి రుసుము రు 1. భోజనమునకు ప్రత్యేకము.

రాయలసీమలోని అన్ని తాలూకాలనుండి ప్రతినిధులీ చారిత్రాత్మకమగు మహాసభలలో పాల్గొని సభలను జయప్రదము గావింప ప్రార్థితులు.

సభలన్నియు రైతురక్షణ సంఘమువారి యాజమాన్యమున జరుగును.

డి. యస్. వల్లభరావు,
కార్యదర్శి

అగ్ని ప్రమాదము.

ఉదయగిరి తాలూకా కావ్యడి గ్రామంలో 16-5-38 పగలు 12 గంటలకు అగ్నిప్రమాదము కలిగి 17 మంది తాలూకు 27 యిండ్లున్న ఆహారధాన్యములు వైద్యప్రయత్నముల్లు కాలిపోయి అల్లాడుచున్నారు. తినను తిండిలేదు. కట్టవస్త్రములు సహా లేవు. మిడిమిడి కాసే ఈ ఎండకు నిలవ నీడలేక అల్లాడే యీ దురదృష్టవంతులకు ప్రభుత్వము వారు సహాయము చేయవలయునని కోరుచున్నారు.

అగస్త్యరాజు సుబ్బరాయుడు.

ఋణసహాయ చట్టం.

ఆంధ్రరాష్ట్ర ఏజన్సీ ప్రజలసంఘ ప్రకటన.

మద్రాసు అగ్రికల్చరిస్ట్సు రిలీఫ్ ఆక్టు (IV ఆఫ్ 1938) మార్చి 22 తేదీనుండి అమలులోనికి వచ్చినది. చట్టముయొక్క ఉద్దేశ్యము రాష్ట్రములో కృంగి కృశించి పోవుచున్న వ్యవసాయదార్లను ఋణబాధలనుండి విముక్తులజేసి వ్యవసాయ వృత్తి వర్ధించుటయే! కాని యీ బిల్లు ఎందరు వ్యవసాయదార్లకు సహాయపడుచున్నదికే నిజముగా వ్యవసాయము చేసే వ్యవసాయపు కూలీలు, వ్యవసాయదారు నిర్వచనక్రిందికి రానందున చేయుటచే వారికి నిరుపయోగమే కదా! పోనీ, రైతులందరికి ఉపయోగపడుచున్నదాయంటే గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఆక్టు 1935 సెక్షన్ 92 (1) ప్రకారం జేటి వరకు గవర్నరుగారి ప్రకటన వలన హేతువుచే చెన్నరాష్ట్రములోని పూర్తి మినహాయింపు ప్రాంతములగు లక్కదీవ్, మినకాయ్, అమిండీవి, ద్వీపములగు తూర్పు గోదావరి, విశాఖపట్నం ఏజన్సీ ప్రదేశములకు వర్తించుటలేదు. పై సెక్షను 92 (1) ప్రకారం కేంద్ర రాష్ట్ర శాసన సభలవారిచే చేయబడ్డ ఏ చట్టము గవర్నరుగారి ప్రత్యేక ఆర్డరు లేక యీప్రాంతముల వర్తింపదు. వర్తింపజేయదలచినపుడు కూడ గవర్నరుగారు తన యిష్టము వచ్చిన మార్పులతోను మినహాయింపులతోను, అంతటగాని, లేక కొంత భాగమునకుగాని వర్తింపజేయవచ్చును.

ఋణదాతలు, జమీందార్లు మిక్కిలి ఆతురతతో బాకీలు, బకాయిలు గురించి ఈ ఏజన్సీ ప్రాంతములలోని వ్యవసాయదార్లను ఒత్తిడిచేసి, కోర్టులకీడ్చి కొంపగోడు వేలంవేయించి వివిధ విధముల బాధించుచున్నారు. ఇట్టి చర్యలకు గురియైన ఏజన్సీ ప్రజలు అన్ని ప్రాంతములలోను సభలు, తీర్మానములు, మహజర్లు, డిప్యుటేషన్లు ద్వారా తమ యిక్కట్లను, కోర్కెలను ప్రభుత్వమునకు వెల్లడించుచున్నారు. ఏజన్సీ ప్రజల సంఘములు చేయవలసిన ఆందోళన చేసినది. కాని ఇవి అన్ని వినవారెవరు!

అయితే అమాయకులగు ఈ అడవిప్రజల మొరలు అరణ్యరోదనలు కావలసినదేనా! నేటికి సుమారు 52 దినములనుండి రాష్ట్రములోని, యితర ప్రాంతములలోని సోదర రైతులు బిల్లు ఫలితము ననుభవించుచుండ, ఇక ఎన్నిరోజులు వీరుల రేపా మాపా అని ఎదురుచూస్తూ యుండవలెనో? కాబట్టి శాసన సభాసభ్యులు, కాంగ్రెసు సోషలిష్టు రైతు కార్మిక మొదలగు సంఘములన్నియు సదరు బిల్లు రాష్ట్రములోని ఏజన్సీ అన్ని ప్రాంతములకు, ఏవిధమైన మార్పు, మినహాయింపు లేకుండనున్నా ఆక్టు ననుసరించి పెట్టుకొను పిటీషనులకు లిమిటేషనులు మొదలయినవి లేని పద్ధతిన్నీ, ఏ తేది నుంచి రాష్ట్రములోని యితర ప్రాంతములలో అమలు జరుపబడుచున్నదో ఆ తేదినుండి ఏజన్సీలోకూడ అమలు జరుగుటకును అటువిస్కృట చేయబడిన దావాలు జప్తులు వేలాలు వగైరాల్లో పూర్తిగా రద్దు చేయుటకు అవసరమగు ఆందోళన జరుపవలెను.

ఏజన్సీ సోదర, సోదరీమణులారా! యీ యిక్కట్లు యీనాటితో గాని, యీఋణచట్టముతో గాని తీరవలసినవిగావు. నూతన రాజ్యాంగ చట్టము అమలునందుండి అందు ఇప్పటివున్న 91, 93 సెక్షనులు పూర్తిగా రద్దుకానంతకాలము, యీ వ్యవస్థను, యీ బాధలుతప్పవు. ఆదివిప్రజలని గాని, అమాయకులనిగాని వారికి వివక్ష సహా యము లేకపోవటమన్నమాట కల్ల. ఏనాడైతే మన్య ప్రాంతముల ప్రజలెల్లరు సంఘములుగా ఏర్పడి సంఘశక్తిని ప్రదర్శింపగలరో ఆనాడేయీయము కలుగును. కావున 18 ఏండ్లు దాటిన స్త్రీ పురుషులెల్లరు సంఘసభ్యులుగా చేరి సర్వవిధముల సంఘమును వృద్ధిపర్చండి.

వెంటనే ప్రతి తాలూకాలోని వ్యవసాయదారులు తమతమ వీలునుబట్టి ఒకతేదీ నిర్ణయించుకొని, ఆ తేదీని స్థానిక రెవిన్యూ అధికార్ల దగ్గరకు యాత్రలు సాగించి మీయిబ్బందులను, అవసరములను వెల్లడించండి.

కొరసాటి పట్టాభిరామయ్య,
ప్రధాన కార్యదర్శి

రథంక్రింద బిడ్డను వేసారు.

నెల్లూరికి 6 మైళ్ళ దూరంలో వున్న నరసింహుల కొండమీద తిరునాళ్ళ జరుగుతూవుండగా రథోత్సవముజరుడు రథం చక్రాల క్రింద ఒక బిడ్డ పడిపోతున్నదని పెద్ద గల్లాగుప్పెటి రథం సాగలేదు. యాత్రికుల తాతోమహోత్సవం బిడ్డను వేసుకొండి తమాషాకేండి అని కొందరు అంటున్నారు ఒక వర్తమానం. ఈతం తమాషా బిడ్డ ప్రాణంపోతేఎట్లాగు గవర్నమెంటు లేదా కొన్నారా? ఎంత కాంగ్రెసు గవర్నమెంటు అయితేమటుకు అని మహోత్సవంలో కొట్టగలరు. తరువాత యిదంతా ఫిలింలోకరమడీ FAMOUS FILMS వారి తిరుపతి వెంకటేశ్వర మహాత్మ్యం" ఫిలింలో యిది ఒక ముఖ్యమైన ఘట్టం - "వెంకటేశ్వరమహాత్మ్య." తెలిసేది అని చెప్పినతర్వాత కొంత శాంతి-హా టెంగు జరిగింది. రథం సక్రమంగా సాగిపోయింది.

—ఒక విలేఖరి.

మునగాల ఎస్టేటు పత్రాలు

10 వ పేజి తరువాయి.

రావాలి. వంటకు సరిగా కట్టెల పోతే దెబ్బలు. 1-4-0 జీతం పూర్తిగా మామిడితోటకు కంగాళకి పెట్టాలి. రోజూ 10, 12 వాసి మనుష్యులు ఎంతో కాలంనుండి చేసేగాని అవనివృత్తిగాదు. మామిడికాయలుకోసి గుమాస్తాలకివ్వాలి. రైతులు చేలలో దొంగతనముగా కోసుకొనులు కోయక వచ్చి గుమాస్తాలకివ్వాలి. ఈతకాయలు, తాటికాయలు కోసికొనిపోయి కోటలోయివ్వరావాలి. చెరువు తిరుణాళ్లకు పందిర్లు వేసి పెట్టాలి. వాటికి కావలసిన తాటాకులు స్వయంగా కొట్టుకరావాలి. ప్రతిరోజూ ఉదయమేపోయి కొత్వాలును చేసిరావాలి. పొగాకు తోటకు స్వంత మన్నులతో ఏరు కట్టాలి. దొరల తోటలలో పనిచేయాలి. ఇళ్లకు వెళ్లు ప్రదు కామాలేనైనా దొంగతనంగా తొడుక పోతున్నారేమో అని ఎస్టేటు నౌకర్లు బట్టలు విప్పి సోదాచేస్తారు. పనికూడెం, గంగిరెద్దులవాడెముల పోడ్డపైకి ఎక్కర పోయాలి, గాపుగలు తిప్పాలి, వంతాడు పేరు వందలకు ఒక మాదిగను క్రమతో రాలగొట్టాను. ఒక ఎస్టేటు నౌకరు దంపుకు కైకూలి వాళ్లకు తెచ్చాటికి పోయి ఒక మాదిగ కూలీలను పప్పుబారి యానికే పొంతిని వచ్చినందుకు ఆగ్రహమైనదని ఒక నౌకరు కూతె బరికెతో కొట్టాను ఎందుకు కొడ్తావని రక్తంలాతుంటే తిరిగి బదులు తావాయని పాపాలోవుంది, 8 రోజులు తిండి తిప్పలులేకుండా బాధించి ఇక ముందు ఆలాచేయకుండా ఉండగలందులకు రు 25-0-0 లకు నోటు వ్రాయించుకొని వదలి పెట్టారు. దంచు దానికి బియ్యం ఇస్తారు ఇళ్లకు తీసుకపోయి దంచి తిరిగి కూడెం పోయి బియ్యము ఇచ్చిరావాలి. ఆడవాళ్లు వెళ్లినా తిరిగి పెట్టరు. పిల్లల తల్లులనైనా త్వరగా విడిచి పెట్టరు. బియ్యం సరిగ్గాలేక పోతే ఎంత రాత్రి అయినా దంచి అప్పుడు పోవాలి.


స్టౌ బీడీ



ఒకసారి పీల్చి పొగాకుందలి సువాసన గమనింపుడు.

1932 నుండి నెల్లూరులో ప్రసిద్ధిగాంచిన

డాక్టరు. యం. కె. కోరాగారి దంత చికిత్సాశాల



పరిశుభ్రమైన దంతములవలన మనశరీరము
నకు ఆరోగ్యము కలుగుచున్నది
ఆరోగ్యమే మహాభాగ్యము.
దంతములు నమ్మకముగా గ్యారంటీగా
కట్టబడును.

అడ్రసు:—డాక్టరు. యం. కె. కోరా.
(రామకృష్ణయ్యను కాఫీహోటలు ఎదుట వుండు
ఆర్. సుబ్బయ్యనాయుడుగారి మిద్దెలో)
ట్రంకురోడ్డు నెల్లూరు.

వచ్చుచున్నది. తేదీ నిరీక్షింపుడు

కుబేరా ఫిలిమ్స్‌వారి తెలుగు పౌరాణిక చిత్రరాజం.

భక్త మార్కండేయ

మే ఆఖరులో విడుదల.



తెలుగు పౌరాణిక చిత్రరాజం.

ఒక భక్తి పారవశ్యతేగాను
రాగరంజిత మధురగానము
కడుపుబ్బ నవ్వించు హాస్యము
తన్మయత్వ మొందించు
నృత్యము,
ఆనందమయ జగత్తంతా
ఇందే యిమిడియున్నది.

తారాగణం.

రామకృష్ణశాస్త్రి
ఘంటశాల
శ్రీరంజని
శాంతకుమారి
శకుంతల

దైరక్టరు
చిత్రపు నారాయణమూర్తి బి. ఏ

ప్రొడక్షన్ డైరక్టరు:
ఏ గోపాల్‌రావు
కె. గున్నయ్య

ఆర్ట్ డైరక్టరు:
టి. వి యస్. శర్మ
విశ్వనాథ కవిరాజు

గగ్గయ్య—
రాయప్రోలు—
జ.య. స్వామి—
జి రాధాకృష్ణయ్య

Apply For Booking:

Kubera Films Ltd.,

Landons Gardens,
50 Punamalli High Road, MADRAS.

Printer Publisher and Editor:— N. V. Rama Naidu Zamin Ryot Press 168 Danduvari St. Nellore.